# శేష వాహనంపై రంగనాథుడు



**గుత్తి, మేజర్ న్యూస్ :**
మండలంలోని తోండపాడు గ్రామంలో వెలసిన శ్రీ బొలికొండ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రంగనాథుడు శేష వాహనంపై కోలువుతీరి భక్తులకు దర్శనమిచ్చారు. దేవాదాయ శాఖ ఈఓ దేవాదాసు అధ్వర్యంలో అలయ అర్చకులు రవికుమార్, నవీన్ కుమార్, లికిల్ ఉదయ్ కిరణ్, చేతన్ స్వామి శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథ స్వామి ప్రత్యేక అలంకణతో దూపదీప నైవేద్యం మహమంగళహారతితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను గ్రామ పుర విధుల్లో గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో జట్పిటిసి రాధిక, సర్పంచ్ రుక్మిణి, ప్రవీణ్ కుమార్, పురుషోత్తం, అలయ సిబ్బంది రామకృష్ణ, బాలు తదితరులు పాల్గొన్నారు.

17వ వసంతంలోకి
సూర్య
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 21 ఫిబ్రవరి 2024 | పేజీలు 14

## ఎన్నికలకు అన్ని విధాలా సన్నద్ధం కావాలి

### జిల్లా కలెక్టర్ యం.గౌతమి




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను కఠినంగా అమలు చేయాలి**

**నివేదికలను సమయపాలనతో స్పష్టంగా అందించాలి**

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :**
సార్వత్రిక ఎన్నికలకు అధికారులు అన్ని విధాలా సన్నద్ధం కావాలని, ఎన్నికల కమీషన్ మార్గ దర్శకాలను కఠినంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. మంగళ వారం అనంతపురం నగరంలోని జేఎన్టీయూ ఆడిటోరియంలో సాధారణ ఎన్నికలు – 2024లో భాగంగా ఎస్ఎస్టి, విఎస్టి, వివిటి, ఎఫ్ఎస్టి మరియు ఎంసిసి టీంలకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల్లో ఎస్ఎస్టి, విఎస్టి, వివిటి, ఎఫ్ఎస్టి మరియు ఎంసిసి టీమ్ అధికారులు ముఖ్యపాత్ర వహించాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు పూర్తి అయ్యాక, ఆర్వో స్థాయిలో మరోసారి శిక్షణ కార్యక్రమాలు మార్చి మొదటి వారంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యాక ఆయా టీంల అధికారులు అన్ని విధాల సన్నద్ధమై ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను కఠినంగా అమలు చేయాలన్నారు. నిరంతరం ఎస్ఎస్టి, విఎస్టి, వివిటి, ఎఫ్ఎస్టి మరియు ఎంసిసి టీమ్ అధికారులు జాగ్రత్తగా ఉండాలని, అధికారులు ఎన్నికల విధుల్లో ఉన్నామని గుర్తుంచుకోవా లన్నారు. ఎక్కడా ఎలాంటి సమస్యలు రాకూడదని, ఆయా టీంల అధికారులు ఎన్నికల్లో ఏం చేయాలి అనే దానిపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మారుతున్న కాలానికి తగ్గట్టుగా అధికారులు కూడా మారాలని, ఎన్నికల వేళ సివిజిల్ యాప్, ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల్లో మద్యం, డబ్బు, ఇతర వస్తువులు రవాణా కాకుండా ఐటీ, ఎన్ఫోర్స్మెంట్ శాఖలు మేజర్ రోల్ వహించాలన్నారు. ఎక్కడ ప్రజలు, ఓటర్లను ప్రలోభపరచ కుండా స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలన్నారు.

03 పేజీలో



## పోలింగ్ కేంద్రాల్లో వెంటనే అన్ని సదుపాయాలు కల్పించాలి

**-డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**తాడిపత్రిలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్, పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**

**తాడిపత్రి మేజర్ న్యూస్:** సాధారణ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో అన్ని సదుపాయాలను పూర్తి స్థాయిలో వెంటనే కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం సాధారణ ఎన్నికలలో భాగంగా తాడిపత్రి పట్టణంలోని డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పట్టణంలోని క్రీస్ట్ ద కింగ్ ప్రైమరీ స్కూల్ లో, శ్రీ సుధా శ్రీరాములు మెమోరియల్ రోటరీ మున్సిపల్ హైస్కూల్లో పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

మిగతా 02 ››

## ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

### -జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు



**పుట్టపర్తి మేజర్ న్యూస్:**
రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని, ప్రశాంత వాతావరణంలో జిల్లా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించే విధంగా గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఉదయం నుండి సాయంత్రం వరకు రెండు విడతలుగా ఎన్నికల విధులలో పాల్గొంటున్న ఫ్లయింగ్ స్క్వాడ్, ఎన్నికల ఖర్చుల వ్యయ పర్యవేక్షణ కమిటీ,వీడియో సర్వేలెన్స్ టీం, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎం సి ఎం సి) అకౌంటింగ్ టీం, వీఎస్టీ, వివిటి పర్యవేక్షణ బృందం తదితర సభ్యులు చేపట్టవలసిన విధి విధానాల గురించి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పుట్టపర్తి ,కదిరి , ధర్మవరం అలాగే మధ్యాహ్నం నుంచి పెనుగొండ, హిందూపురం, మడకశిర నియోజకవర్గాలకు సంబంధించిన అయా టీం ల అధికారులు, పోలీస్ ఇతరత్రా శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా తొలుత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ శిక్షణ కార్యక్రమం ద్వారా భారత ఎన్నికల సంఘం నిబంధనలపై ఆయా బృందాలకు వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ అవగాహన కల్పిస్తూ పలు సూచనలు,ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ఎన్నికలను సజావుగా నిర్వహించడం కోసం ఎన్నికల విధులకు కేటాయించిన వారందరూ తొలుత తాము నిర్వర్తించే విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలలో ప్రతి సూక్ష్మ అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించి వాటిని పూర్తి స్థాయిలో ఆవళింపు చేసుకోవాలన్నా రు. శిక్షణలో పాల్గొంటున్న బృందాలు ఎన్నికల సమయంలో నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికలలో శిక్షణ అనేది అత్యంత కీలకమన్నారు. ఎన్నికల విధులలో ఆయా నోడల్ అధికారులకు ముఖ్య పాత్ర ఉంటుందన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా విధులు నిర్వర్తించే అధికారులు, ఉద్యోగులు సమన్వయ సహకారాలు అందిపుచ్చు కోవాలని తద్వారా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం అగుటకు అవకాశం ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో జరగనున్న

మిగతా 3లో



## వర్షా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు




**శింగనమల మేజర్ న్యూస్ :** మండలపరిధిలోని పెద్దమట్ల గొంది గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఫ్రీ మెడికల్ క్యాంపు జనరల్ ఫిజికల్ డాక్టర్ సుప్రజా చౌదరి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.అనంతరం డాక్టర్ సుప్రజా చౌదరి మాట్లాడుతూ క్యాంపులో ఉచిత వైద్య సేవలు అందించారు. అనంతరం షుగర్ పరీక్షలు చక్కర, వ్యాధి దగ్గు జ్వరం, కడుపునొప్పి గడ్డలు కిడ్నీలలో రాళ్లు కీళ్ల నొప్పులు, గర్భిణి స్త్రీలకు ప్రత్యేకంగా చికిత్స నిర్వహించారు. సంతానం లేని సమస్యలు కూడా పరిష్కారం అందించారు. ఎస్ ఎస్ వి వారి ఆధ్వర్యంలో ఉచితంగా కంటే పరీక్షలు చేశారు మరియు ఆపరేషన్ లేకుండా కూడా చికిత్స అందిస్తామని తెలిపారు. అలాగే స్త్రీలకు సంబంధించిన అన్ని సమస్యలకు ప్రత్యేకమైన వైద్యం దగ్గు జ్వరం ఆస్తమా విరోచనాలు థైరాయిడ్, ఇతర సమస్యలు కూడా చికిత్స అందించారు. పురుష సంబంధిత అన్ని సమస్యలకు వైద్య సదుపాయం అందించారు గర్భ కోస వ్యాధి కిడ్నీలో రాళ్లు సమస్యలకు కంటి మరియు చెవి ,ముక్కు, గొంతు సమస్యలకు అలర్జీ గజ్జి తామర మొదలగు సమస్యలకు చిన్న పిల్లల వైద్య అందించారు. పెద్దమట్ల గొంది గ్రామంలో సేవలందించడం తమకెంతో సంతోషకరమని ఇలానే ప్రతి గ్రామంలోనూ వెళ్లి వైద్య పరీక్షలు ఉచితంగా అందిస్తామని వర్షా హాస్పిటల్ చేస్తున్న సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు.

## బ్లాక్ ఫంగస్ బాధితుడికి రూ.20వేలు ఆర్థిక సాయం



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎనమలదొడ్డి గ్రామానికి చెందిన బోయ మహదేవ కరోనా సమయం నుంచి బ్లాక్ ఫంగస్ వ్యాధితో బాధపడుతుండేవారు. కుటుంబ పోషణ కూడా కష్టంగా మారడంతో పలుమార్లు ఉపాధ్యాయుడు బద్దే నాయక్ చేయూత అందించారు. కర్ణాటకలోని బెంగళూరు లో బ్లాక్ ఫంగస్ కు వైద్య చికిత్స అవసరమైనది. దీంతో మంగళవారం ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ను సంప్రదించగా స్పందించిన ఆయన తన మిత్రులు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సురేష్, లోకేష్, బంగారు షాపు హరి, కళ్యాణదుర్గ్ ఎక్స్ ప్రెస్ ఎడిటర్ తలారి చంద్రశేఖర్ లతో కలిసి బాధితుడు బోయ మహాదేవ కు రూ.20వేల చెక్కు ను బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్ఫినిటీ చారిటబుల్ చైర్మన్ బద్దే నాయక్ ఆధ్వర్యంలో నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న పేద ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో విద్యా, వైద్యంతో ఎవరు ఇబ్బంది పడకూడదు అన్నదే ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యం అన్నారు.

## ఘనంగా భీష్మ ఏకాదశి జయంతి వేడుకలు



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో గంగపుత్రుడైన "భీష్మ ఏకాదశి" జయంతి సందర్భంగా భీష్మ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపూర్ జిల్లా బెస్త సేవ సంఘం ఉపాధ్యక్షుడు మనోహర్, గుంతకల్లు మండల బెస్త సేవ సంఘం అధ్యక్షుడు సత్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి పునీత్, బెస్త సేవ సంఘం మాజీ అధ్యక్షులు ముత్యాలప్ప, శ్రీరాములు, కుల్లయ్యప్ప, విజయ్ ఇతరులు పాల్గొనడం జరిగింది.

## అన్న సంతర్పణ కోసం శివ స్వాములకు రూ.10,100లు విరాళం అందజేత

**డి హిరేహల్, మేజర్ న్యూస్ :** శివ మాలాధారణ స్వాములకు వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో అధ్యక్షులు ఇతర సభ్యులు శివ స్వాములకు విరాళంను వితరణ చేశారు. మంగళవారం రాయదుర్గం పట్టణంలోని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకులు బండి క్రిష్టప్పను శివ మాలాధారణ స్వాములు కలిసి పూజలు తదితర అంశాలపై ఆయనకు వివరించారు. మాల ధారణ స్వాములు తెలిపిన అంశాలపై సంతృప్తి చెందిన ఆయన ఆ సేవా సమితి కార్యదర్శి ఎన్.టి సిద్ధప్ప, ఉపాధ్యక్షులు మలకన్న ఇతర సభ్యులతో చర్చించి అన్న సంతర్పణ కోసం మాలాధారణ శివ స్వాములకు రూ.10100లు విరాళం అందజేశారు. తాము విరాళం అడిగిన వెంటనే వాల్మీకి సంక్షేమ సేవా సమితి కమిటీ సభ్యులతో చర్చించి ఆ సంఘం తరఫున అన్నసంతర్పణకు విరాళం అందించినందుకు శివ మాలాధారణ స్వాములు బండి క్రిష్టప్పకు, కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. మంగళవారం రాయదుర్గం పట్టణంలోని ఆయన స్వగృహంలో ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు అజయ్ టైలర్ రఘు, గిడ్డ తిప్పేస్వామి, నిక్కర్ హనుమంతు, మిత్రులు న్యాయవాదులు సూర్య జాన్సన్, రఘు నాయక్, చిరు వ్యాపారి గాజుల భీమరాజులు పాల్గొన్నారు.



### మహాభారతానికి ఆద్యుడు భీష్మ పితామహుడు

## ఘనంగా భీష్మ ఏకాదశి వేడుకలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గంగపుత్రుడైన భీష్ముడు మహాభారతానికి ఆద్యుడని, భీష్ముడు లేని భారతం ఊహించలేమని , తండ్రి కోసం అజన్మాంతం రాజ్యాన్ని, ఇటు వివాహాన్ని రెండింటిని విడిచిపెట్టి గొప్ప త్యాగమూర్తిగా చరిత్ర పు టలకెక్కిన దీశాలి అని, తన చేతిలో ఆయుధం ఉన్నంతవరకు ఎవరు జయించలేరని తెలుసుకున్న శ్రీకృష్ణుడు పాండవులను రక్షించడానికి భీష్మ పితామహుని దగ్గరకు పంపి అతని మరణ రహస్యాన్ని చెప్పించినాడంటే అతని యొక్క ధైర్యసహసాలు ఎంత గొప్పవో అవగతం అవుతోందని, అలాంటి భీష్మ పితామహుడు గంగపుత్రులకు ఆదర్శనీయుడని బెస్త సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు బెస్త తిప్పయ్య, ఉపాధ్యక్షులు బెస్త ఎర్రి స్వామి, ఉరవకొండ మండల అధ్యక్షులు బెస్త హరి తెలిపారు. మంగళవారం బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో పట్టణ శివారు లోని ఈశ్వరమ్మ ఆలయంలో భీష్మ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగపుత్రులు భీష్ముని చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి, పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం బెస్త సేవా సంఘం ప్రతినిధులు బెస్ట్ తిప్పయ్య, బెస్త ఎర్రి స్వామి, బెస్త హరి మాట్లాడుతూ గంగపుత్ర వంశీకులైన బెస్తలు నేటికీ శ్రమ జీవులు గానే జీవనం గడుపుతున్నారని, సముద్ర వేటలో మత్స్య సంపదను సృష్టించి దేశానికి ఎంతో ఆదాయాన్ని తెచ్చి పెడుతూ తాము మాత్రం కడుదరిద్రంలో , కనీస అవసరాలు సైతం తీరక అంటరాని వారు గానే బతుకుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రాజకీయ పార్టీలకు ఓటు బ్యాంకు గానే ఉపయోగపడుతున్నామని, ఆర్థిక, రాజకీయ, సామాజిక న్యాయానికి నోచుకోక గర్భ దరిద్రంలో జీవనాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో బెస్తలు ఆర్థిక, సామాజిక, రాజకీయ పురోగతి సాధనకు అందరూ సంఘటితమై ఐక్యంగా తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. బెస్తల పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్న రాజకీయ పార్టీలను భూస్థాపితం చేయడానికి గంగపుత్రులందరూ రాయలసీమ బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో ఐక్యంగా తమ హక్కుల కోసం నిరంతర పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు.

ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు బెస్త రామన్న, బెస్త రామాంజనేయులు, బెస్త వెంకటేశులు, పట్టణ కార్యదర్శి బెస్త ఎర్రి, సభ్యులు వీరేష్, సాయి కృష్ణ, సర్వేష్, శ్రీనివాసులు, మురళి, పకీరప్ప, అనిల్ కుమార్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్‌పై దాడి దారుణం - బిజెపి



**యాడికి, మేజర్ న్యూస్ :** రాప్తాడు సిద్ధం కార్యక్రమంలో కవర్ చేయడానికి వెళ్లిన ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడి హేయమైన చర్యలని తాడిపత్రి బిజెపి కో కన్వీనర్ పొట్టే గంగాధర్ అన్నారు. మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థ రెండు కన్నులాంటిమని మీడియా మూడో కన్ను లాంటిదని ప్రజలకు నాయకులకు వారేదిగా ఉన్న మీడియా పై దాడి చేయడం సబబు కాదన్నారు. దాడి చేసిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలంటూ వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి కన్వీనర్ చింత చౌదయ్య, కంబగిరి రాముడు, కృపాకర్, రాజేంద్ర, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి వేడుకకు హాజరైన వైసీపీ నాయకుడు

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల పరిధిలోని వీరన్న పల్లి గ్రామంలో కాయపాటి వేణుగోపాల్ పెళ్లి వేడుకల్లో మండల వైసిపి నాయకుడు బాలా రమేష్ బాబు, డిప్పుల శంకర్ వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## పోలింగ్ కేంద్రాల్లో వెంటనే అన్ని సదుపాయాలు కల్పించాలి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల కోసం తాడిపత్రి డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసే డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ లలో రెండు మూడు రోజుల్లోపు అన్ని పనులు పూర్తి చేయాలన్నారు. పెండింగ్ ఉన్న పనులను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, కట్టుదిట్టంగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం పట్టణంలోని క్రిస్ట్ ద కింగ్ ప్రైమరీ స్కూల్ లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఏర్పాట్ల విషయమై సంతృప్తి వ్యక్తం చేశారు. తదనంతరం శ్రీ సుధా శ్రీరాములు మెమోరియల్ రోటరీ మున్సిపల్ హైస్కూల్లో పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలని, అన్ని పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలను పూర్తిగా కల్పించాలన్నారు. త్వరితగతిన సదుపాయాల కల్పన పూర్తి చేయాలని ఆదేశించారు. ఎలాంటి పెండింగ్ లేకుండా పనుల పూర్తిపై అధికారులు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ రాంభూపాల్ రెడ్డి, డి.ఎస్.పి గంగయ్య, సిఐలు లక్ష్మీకాంత్ రెడ్డి, మురళీకృష్ణ, తహసిల్దార్ ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ రవి, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ నారాయణస్వామి, ఎస్సైలు, డిగ్రీ కళాశాల, పాఠశాలల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విలేకరిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**యాడికి, మేజర్ న్యూస్ :** రాప్తాడు వద్ద జగన్ నిర్వహించిన సిద్ధం అనే కార్యక్రమానికి కవరేజ్ కోసం వెళ్ళిన ఆంధ్ర జ్యోతి ఫోటో గ్రాఫర్ శ్రీకృష్ పై దాడి చాలా దారుణమని మండల విలేకరులు తెలుపుతూ మంగళవారం విలేకరులంతా కలిసి స్థానిక డిప్యూటీ తహశీల్దార్ కు వినతిపత్రాన్ని అందించారు. దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏవైనా ఉంటే పార్టీలు చూసుకోలే తప్ప ప్రజలకు మంచి మెసేజ్ అందించే వాళ్ళకి వారిపై దాడి చేయడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయ విలేకరులంతా పాల్గొన్నారు.

## 26న అనంతలో కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ

### ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కేంద్రంగా ఫిబ్రవరి 26న కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర వ్యవహారాల బాధ్యులు మాణికంఠాకూర్, పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల హాజరవుతున్నారని, జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు హాజరై భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాపరెడ్డి, మాజీ పీసీసీ అధ్యక్షులు, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉరవకొండ పట్టణ శివారున సత్యం కన్వెన్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. గతంలో రాయలసీమ జిల్లాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎంతగానో కృషి చేసినట్లు గుర్తు చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వానికి కరువు జిల్లా అనంతపురం ప్రజల సమస్యలు పట్టడం లేదని విమర్శించారు. కనీసం ఒక అజెండా అంటూ లేకుండా పాలన సాగుతోందని తెలిపారు. మొట్టమొదట ముఖ్యమంత్రి జగన్ దేనికి సిద్ధమో చెప్పాలని సూచించారు. గత కాంగ్రెస్ పాలనలో మంత్రి హోదాలో రఘువీరారెడ్డి, శైలజా నాథ్ గా నేను జిల్లా అభివృద్ధి పనులపై తమ వంతు దృష్టి సారించామని తెలిపారు. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అమలు చేయనున్న విధానాలను బహిరంగ సభ వేదికగా ప్రజలకు తెలియజేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నారని, వాటిని ప్రశ్నించే ప్రతిపక్షాలను, ప్రజా సంఘాలను, ఉద్యోగులను పోలీసులతో అనగదొక్కే చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఈ నెల 26న అనంతపురం లో జరిగే భారీ బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున చారలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఇంచార్జ్ పొడపాటి రామానాయుడు, డిసిసి ఉపాధ్యక్షులు వడ్ల ఆంజనేయులు, డిసిసి ప్రధాన కార్యదర్శి సోనియా సీన, రాష్ట్ర బీసీ విభాగం కార్యదర్శి రేగాటి చెన్నప్ప, బ్యాళ్ళ ప్రసాద్, పట్టణ అధ్యక్షులు సుధాకర్, ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలకు అన్ని విధాలా సన్నద్ధం కావాలి

మొదటి పేజీ తరువాయి

సివిజిల్ యాప్ ద్వారా ఫిర్యాదును ఎక్కడ నుంచి ఎవరైనా నమోదు చేయొచ్చని, ప్రతి ఫిర్యాదుని సీరియస్ గా తీసుకొని విచారణ చేయాలన్నారు. ఎన్నికలవేళ సమయం కూడా ఎంతో ముఖ్యమని, ఏ నివేదికలు అడిగినా సమయపాలనలోపు అందించాలని, ఏ రోజు వచ్చిన ఫిర్యాదును ఆ రోజే పరిశీలించి రిపోర్టులు ఇవ్వాలన్నారు. ఎన్నికలు నోటిఫికేషన్ విడుదలయ్యాక రకరకాల ఫిర్యాదులు వస్తుంటాయని, నామినేషన్లు పూర్తయ్యాక మరో రకం ఫిర్యాదులు వస్తుంటాయని, పోలింగ్ రోజుకు సంబంధించి వివిధ రకాల ఫిర్యాదులు వస్తాయని, మోడల్ కోడ్ తొలగించే వరకు జాగ్రత్తగా పని చేయాలన్నారు. ఎస్ఎస్టి, విఎస్టి, వివిటి, ఎఫ్ఎస్టి మరియు ఎంసిసి టీమ్ ల పాత్రకు సంబంధించి ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు ఏమి ఉన్నాయనేది ముందుగానే చూసుకోవాలని, మార్గదర్శకాలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలన్నారు. ఎక్కడి నుంచి అయినా ఫిర్యాదు వచ్చిన వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 2014 ఎన్నికలతో పోల్చుకుంటే 2019 ఎన్నికలు సున్నితమైనవని, 2019 ఎన్నికలతో పోల్చుకుంటే 2024 ఎన్నికలు అత్యంత సున్నితమన్నారు. అధికారులకు ఏవైనా సందేహం ఉంటే సంబంధిత ఆర్వో, డిఇఓకి తెలపాలన్నారు. ఎన్నికల్లో నోడల్ అధికారులకు కూడా ప్రముఖ పాత్ర ఉంటుందన్నారు. ఓటు హక్కు ఎంతో విలువైనదని, ఎలాంటి ప్రలోభాలకు లొంగరాదన్నారు. ఎన్నికలను ఫ్రీ అండ్ ఫెయిర్ గా నిర్వహించేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల్లో లా అండ్ ఆర్డర్ పక్కాగా అమలు చేయాలన్నా రు. ఎన్నికలకు సన్నద్ధం కావడం కోసం ఎస్ఎస్టి, విఎస్టి, వివిటి, ఎఫ్ఎస్టి మరియు ఎంసిసి టీమ్ అధికారులు సీరియస్ గా శిక్షణా కార్యక్రమాలను తీసుకోవాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల నోటిఫికేషన్ నుంచి అమలులో ఉంటుందని, ఎన్నికలు సజావుగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేం దుకు కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ అధికారులకు అందుబాటులో ఉంటామని, ఎలాంటి సందేహాలు నెలకొన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా సివిజిల్ యాప్ ఉపయోగంలో నెలకొన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, డీఆర్డీఏ పిడి నరసింహారెడ్డి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఎస్ఎస్టి, వివిటి, ఎఫ్ఎస్టి మరియు ఎంసిసి టీం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడికి నిరసనగా...

## ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిరసన చేపట్టిన జర్నలిస్టులు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** జగన్ చేపట్టిన సిద్ధం సభా కార్యక్రమంలో రాప్తాడులో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ విలేఖరి శ్రీకృష్ణపై దాడికి నిరసనగా మంగళవారం కళ్యాణదుర్గం పట్టణంలో పలు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు, జనసేన నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులతో కలసి అంబేద్కర్ విగ్రహంతో ధర్నా కార్యక్రమం చేపట్టి అనంతరం పట్టణ పురవీధుల గుండా విలేకరులపై దౌర్జన్యకాండ అరికట్టాలి, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి అనే నినాదంతో పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తూ టీ సర్కిల్ కూడలి మీదుగా గాంధీ సర్కిల్లోని గాంధీ విగ్రహం వరకు పలు నినాదాలతో ర్యాలీగా వెళ్లి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రీకృష్ణపై దాడికి నిరసనగా దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని విలేకరులపై దౌర్జనకాండ అరికట్టాలని అనే నినాదంతో గాంధీ విగ్రహం ముందు నిరసన తెలియజేశారు. అనంతరం ర్యాలీగా టీ సర్కిల్ కూడలిలో మానవహారంగా ఏర్పడి పలు నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు అనంతరం ర్యాలీగా వెళ్లి ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టి ఆర్డీవో కార్యాలయ అధికారికి విలేకరులపై దౌర్జన్యకాండ అరికట్టాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం ఏపీడబ్ల్యూజే జిల్లా నాయకులు లింగప్రసాద్, కరణం తిప్పేస్వామి పలువురు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానంగా ఉండి ప్రజా శ్రేయస్సు ధ్యేయంగా పనిచేస్తున్నటువంటి విలేకరులపై రాజకీయ పార్టీలు ఇతర అసాంఘిక శక్తులు నుండి విలేకరులను భయభ్రాంతులకు గురిచేస్తూ పత్రికా రంగ స్వేచ్ఛను అనగదొక్కాలని చూస్తూ విలేకరులపై దౌర్జన్యకాండ చేస్తున్నారని ఇందులో భాగంగానే జగన్ సిద్ధం సభా ప్రాంగణంలోని ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ విలేఖరి శ్రీకృష్ణపై దాడి చేసి చివరికి హత్యాయత్నం చేసే దిశగా ప్రయత్నించారని సాక్షాత్తు ముఖ్యమంత్రి సభా ప్రాంగణంలోని విలేకరులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా శ్రీకృష్ణపై అతి దారుణంగా దాడి చేసి ఆసుపత్రి పాలు చేశారని ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజే నాయకులు మండిపడ్డారు. సమాజంలో మూల స్తంభాలైన పత్రికా రంగానికి భద్రత లేకపోతే సమాజ భద్రత ఏముంటుందని వారు విమర్శించారు అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తూ నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఏపీడబ్ల్యూజే జిల్లా నాయకులు లింగప్రసాద్, కరణం తిప్పేస్వామి, మల్లికార్జున, స్థానిక జనసేన నాయకులు రాజేష్, స్థానిక విలేకరులు కృష్ణ, రవి, మస్తాన్, బాబావలి, వలి, చంద్ర, జయరాములు, మంజు, రామచంద్ర, భాష, సిఐటియు నాయకులు, ఇతర విద్యార్థి సంఘాల నాయకులు, జనసేన కార్యకర్తలు, ఇతర మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో డాబా దగ్ధం

## రూ.5 లక్షల వరకు ఆస్తి నష్టం... ప్రభుత్వమే ఆదుకోవాలి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుండ్లపల్లి క్రాస్ లో షార్ట్ సర్క్యూట్ వల్ల సతీష్ డాబా పూర్తిగా దగ్ధమైన సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. బాధితులు రామాంజనేయులు, భార్య తెలిపిన వివరాలు మేరకు గుండ్లపల్లి క్రాస్, కళ్యాణదుర్గం హైవేపై సతీష్ డాబా పెట్టుకొని జీవనం సాగించేవారమని సోమవారం రాత్రి ఒక గంట సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల డాబా మొత్తం దగ్ధమై ఈ మంటల్లో గ్యాస్ సిలిండర్ పేలడంతో మంటలు వ్యాపించి డాబా మరియు డాబా వెనుక ఉన్న కొట్టం మంటల్లో పూర్తిగా దగ్ధమయ్యాయని కొట్టంలో కొడుకు సతీష్ పెళ్లి కోసం డ్వాక్రా సంఘాల్లో అప్పు తెచ్చిన 2లక్ష రూపాయలు నగదు మరియు డాబా, సామాగ్రి దాదాపు మూడు లక్షలు మొత్తంగా ఐదు లక్షల వరకు నష్టం వాటిలిందని, మా కుటుంబం కట్టబట్టలతో బయటపడ్డామని బాధితులు తెలిపారు. కావున ప్రభుత్వం పూర్తిగా నష్టపోయిన మాకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలన్నారు.

# మోపిడిలో రెండో దశ జగనన్న ఆరోగ్య సురక్ష



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చారని, గ్రామ ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారులు డాక్టర్ వెంకటేష్ నాయక్, డాక్టర్ పావని తెలిపారు. మండల పరిధిలోని మోపిడి గ్రామంలో రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో రెండో దశ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా చిన్నపిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ తేజ ప్రతిమ, కంటి వైద్య నిపుణులు డాక్టర్ చందన్ బాధితులకు వైద్య సేవలు అందించారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి గ్రామంలోని 411 మంది బాధితులు హాజరై వైద్య సేవలు పొందారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ, హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఫార్మసిస్ట్ మంగమ్మ, సి హెచ్ ఓ లు భవాని, భారతి, హెబ్సిబా, హిమబిందు, రూప, నాదస్వరూప, ఏఎన్ఎం లు సలీమా, అనూష, లలిత, హేమలత, హెల్త్ అసిస్టెంట్ ఎస్. రఘునాథ్, వెంకటేష్, సిఓ భగవాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# గుంతకల్లు డిఎస్పీని కలిసిన మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో మాదిగలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటిని పరిష్కరించే దిశగా తమ వంతు కృషి చేయాలని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మొలక బాల రామాంజనేయులు గుంతకల్ డిఎస్పి శివ భాస్కర్ రెడ్డిని కోరారు. మంగళవారం మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల రామాంజనేయులు గుంతకల్ డిఎస్పి శివ భాస్కర్ రెడ్డిని తన కార్యాలయానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాల మహానాడు ఉపాధ్యక్షులు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎస్సీలపై దాడులు పెరుగుతున్నాయని గుర్తు చేశారు. ఎస్సీల న్యాయమైన సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేయాలని ఆయన డిఎస్పి శివ భాస్కర్ రెడ్డిని కోరారు. డి.ఎస్.పి మాట్లాడుతూ ఎస్సీలకు అన్ని విధాల అండగా ఉంటామని, తమ న్యాయమైన సమస్యల పోలీసుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా కల్పించారు.

# ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

మొదటి పేజీ తరువాయి

ఆయా శాసనసభ మరియు పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను నామినేషన్ వేసిన రోజు నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల ఖర్చు పరిశీలన బృందాలు కచ్చితంగా వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల ఫలితాలు ప్రకటించిన 30 రోజులలో ఎన్నికల ఖర్చు వివరాలు అందించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికలలో పోటీ చేస్తున్న వివిధ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు అవగాహన ఎంతో అవసరం అన్నారు. రాష్ట్ర సరిహద్దు తనిఖీ కేంద్రాల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండి వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. అక్రమ రవాణా జరిగే మద్యం- నగదు పై గట్టిగా ఉండాలని, ఆస్తుల స్వాధీనంలో నిబంధన మేరకు జాగ్రత్తలు పాటించాలన్నారు. పోలీసు యంత్రాంగానికి రోజువారి విధులతో పాటు అదనంగా ఎన్నికల విధులు ఉంటాయని అందువల్ల వివిధ స్థాయిలో విధులు నిర్వర్తించే పోలీసు శాఖ సిబ్బంది ఓర్పు సహనాలతో విధులు నిర్వర్తించాలని సూచించారు. రాజకీయ పార్టీలు అభ్యర్థుల ద్వారా నిర్వహించే ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, రోడ్ షో అన్నింటిని వీడియో సర్వే లైన్స్ టీం సభ్యులు రికార్డింగ్ చేసి వీడియో పరిశీలన సభ్యుల ద్వారా సదరు వీడియోను పరిశీలించి వాటి వివరాలను అకౌంటింగ్ టీం సభ్యులకు అందించాలని ఆదేశించారు. అకౌంటింగ్ టీం సభ్యుల వివరాలను షాడో అబ్జర్వేషన్ రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. అనంతరం పూర్తి వివరాలను సంబంధిత రిటర్నింగ్ అధికారులకు సమర్పించాలన్నారు. ర్యాలీలు, సమావేశాలు ద్వారా నిర్వహించిన పార్టీ ప్రచార ఖర్చులను నిర్ణయించిన ధరల ప్రకారం నమోదు చేయాలన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అభ్యర్థులు కరపత్రాలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు ఇతర ప్రచార సామాగ్రిని ముద్రించినప్పుడు ఆ ప్రింటర్ మరియు ప్రచురణ కర్తలు ఎన్నికల ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం నిబంధనలు పాటించాల్సి ఉంటుందని, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులకు పోటీ చేస్తున్న అభ్యర్థులకు తెలుపాలని, ఖర్చు వివరాల అంశంలో ఇన్ కమ్ టాక్స్, వాణిజ్య పనుల శాఖ, వ్యయ పరిశీలన శాఖలు ఎన్నికల వ్యయం నమోదులో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ఖర్చుల పరిశీలన బృందాలు రోజువారీగా వివరాలను నివేదిక రూపంలో అందజేయాలని సూచించారు. జిల్లాకు నాలుగు వైపులా కర్ణాటక, ఇతర జిల్లాల సరిహద్దులు ఉన్నందున జిల్లా పోలీసు యంత్రాంగం గట్టి నిఘా పెంచాలని, ఎట్టి పరిస్థితుల్లో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు డబ్బు, మద్యం, ఇతర కానుకలు లాంటివి పంపిణీ చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై కేసుల నమోదు అంశంలో తీసుకోవలసిన జాగ్రత్తలతో పాటు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం విధులు నిర్వర్తించడంలో ఎలాంటి అనుమానాలు ఉన్న వాటిని ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు మునుపే నివృత్తి చేసుకోవాలన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని కేటాయించిన ఎన్నికల విధులను సక్రమంగా బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా స్థాయిలో శిక్షణ కార్యక్రమంలో పూర్తి అయ్యాక నియోజకవర్గ స్థాయిలో కూడా మరోసారి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయిన వెంటనే అధికారులు తమ విధులను చేపట్టాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పోలీసు శాఖ ద్వారా సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాలపై నిఘా ఉంచి ఎప్పటికప్పుడు గ్రామాలను సందర్శించి అక్కడి పరిస్థితులపై అధికారులకు సమాచారం అందించాలని, సరిహద్దు తనిఖీ కేంద్రాల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండి వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి అక్రమ రవాణాలను అరికట్టాలన్నారు. జిల్లాలో జరగనున్న ఎన్నికల్లో సమర్థవంతంగా తమ విధులను నిర్వర్తించి ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా విధుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి అధికారులు అన్ని విధాల సిద్ధం కావాలని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేసి జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశించారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, పెనుగొండ పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ, కదిరి ఆర్డిఓ వంశీ కృష్ణ, ధర్మవరం ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, కదిరి డి ఎల్ డి వో మరియు మాస్టర్ ట్రైనర్ సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్లు పెనుగొండ వంశీ, మడకశిర రంగస్వామి, హిందూపురం శ్రీకాంత్ పుట్టపర్తి అంజయ్య ధర్మవరం రాజ్ కుమార్ , కదిరి కిరణ్ కుమార్ అనంతపురం, హిందూపురం ఇన్ కమ్ టాక్స్ అధికారులు విజయలక్ష్మి, ప్రమీత్, వివిధ టీములకు చెందిన అధికారులు, ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దార్లు మైనోద్దీన్, నరసింహులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నివారణ పై సమీక్ష సమావేశం




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి వారి కార్యలయంలో జాతీయ క్షయ వ్యాధి నివారణ కార్యక్రమము పైన సమీక్ష సమావేశము "వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి అధ్యక్షతన జరిగినది. ఈ సందర్బంగా మాట్లాడుతూ టి బి నిర్ములన కొరకు ప్రతి వైద్య శాఖ ఉద్యోగి పనిచేయాలని కోరారు ,అలాగే ఈ కార్యక్రమము నందు పాల్గొన్న జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డా అనూపమా జేమ్స్, డబ్ల్యూహెచ్వో ప్రతినిధి డా ఉష్మా, మాట్లాడుతూ క్షయ వ్యాధికి సంబంధించిన రోగులకు అందుతున్న సేవలు మరియు పౌష్టిక ఆహారము, అందుతున్న తీరును సమక్షించారు. మరియు డాట్ ప్రొవైడర్స్ – ఆశా కార్యకర్తలు టిబీ రోగులకు అందిస్తున్న సహాయ సహకారాలు గురించి టిబి సూపర్ వైజర్స్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామలలో రోగులకు అన్ని విధాల సేవలు అందాలనీ తెలియజేసారు.

## దుద్దేకుంట గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

### పాల్గొన్న టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామంలో నియోజవర్గ టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మంగళవారం దుద్దేకుంట గ్రామంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందించి భవిష్యత్తు గ్యారెంటీ విషయా లను వివరించారు. ఈ సందర్భంగా టిడిపి ఎమ్మెల్యే కేశవ్ మాట్లాడు తూ బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో తల్లికి వందనం పేరుతో ఇంటిలో ఎంతమంది విద్యార్థులు చదువుతూ ఉంటే వారంద రికీ ఒక్కొక్కరికి సంవత్సరానికి 15000 రూపాయలు, ఆడబిడ్డ నిధి నుంచి 18 సంవత్సరాలు నిండిన ప్రతి స్త్రీకి నెలకి రూ.1500లు, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచ్చితంగా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి రైతుకు ఏటా 20000 వేలఆర్థిక సాయం, 20 లక్షల మందికి యువతకు ఉపాధి, నిరుద్యోగులకు యువ గళం నిధి నుంచి నెలకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి, పేదలకు సంపన్నులు చేయడానికి ప్రత్యేక పథక రూపకల్పన గురించి ప్రజలకు వివరించి ఈసారి తెలుగుదేశం పార్టీని, ఎమ్మెల్యేగా నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు తెలి పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లికార్జున పెద్ద తిప్పయ్య, కన్వీనర్ ప్రసాద్, దుద్దేకుంట తిమ్మప్ప, రమేష్, శ్రీనాథ్, లక్ష్మన్న, రాము, వీరాంజనేయులు, నాగరాజు, వెంకటరమణ, వాల్మీకి నాగరాజు, మహేష్, చెన్నప్ప, శ్రీధర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తక్షణ సాయంగా రూ.10వేలు అందించిన మెట్టు గోవిందరెడ్డి



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** డి హీరేహాల్ మండలం పరిధిలో గొడిసెలపల్లి గ్రామం వాస్తవ్యులు బోయ ఏర్రిస్వామి స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకొన్న మాజీ ఎపిఐఐసి చైర్మన్ రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి ఏర్రిస్వామి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తక్షణమే ఆ కుటుంబానికి ఆర్థిక సహాయ రూ.10,000లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డి. జిల్లా స్టిరింగ్ కమిటీ సభ్యులు పి రవీంద్రనాథ్ రెడ్డి. సింగల్ విండో అధ్యక్షులు బండి వెంకటరెడ్డి, వైస్సార్సీపీ నాయకులు వైస్సార్సీపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పరిపాలన ఒక స్వర్ణ యుగం

### వాలంటీర్ వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శం

### జగన్ చేసిన మంచిని ప్రజలకు వాలంటీర్లు వివరించండి : మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వలంటీర్ వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శం అని జగన్ పరిపాలన ఒక స్వర్ణ యుగమని మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం బెలుగుప్ప తహసిల్దార్ కార్యాలయం దగ్గర జరిగిన వలంటీర్లకు అభినందన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఉత్తమ సేవలు అందించిన వలంటీర్లకు అభినందనలు ఆయన తెలిపారు. 188 మందికిసేవా మిత్ర ఐదు మందికిసేవా రత్న, సేవా వజ్ర అవార్డులను ప్రశంసాపత్రం, నగదు పురస్కారంతో వలంటీర్లను సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటి వద్దకు అందిస్తూ, ప్రజాజీవితంలో భాగమైన వలంటీర్ వ్యవస్థ ఆదర్శంగా నిలిచిందన్నారు. కరోనా సమయం, ఇతర అత్యవసర పరిస్థితుల్లో వలంటీర్ల సేవలు నిరుపమానం అన్నారు. వలంటీర్లు సేవే పరమావధిగా పనిచేస్తున్నారని, నవరత్నాల కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హుల దరికి చేరుస్తున్నారన్నారు. వలంటీర్లు ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు.రెండు రోజుల క్రితం రాప్తాడు లో జరిగిన సిద్ధం సభకు 10 లక్షల మంది ప్రజలు హాజరయ్యారని తెలిపారు. ఈ ఒక్క సభతో ప్రతిపక్షాల వెన్నులో భయం మొదలైందని చెప్పారు. ఈ సారి జరిగే ఎన్నికల్లో ప్రతిపక్షాలను మట్టి కరిపించడం ఖాయమన్నారు. మరోసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని విశ్వేశ్వరరెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు వీరన్న, ఎంపిపి పెద్దన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, సహకార సంఘం అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, పార్టీ మండల అధ్యక్షుడు మచ్చన్న, వైస్ ఎంపీపీ పుష్పావతి, రేఖ వెంకటరెడ్డి, మహిళా సంఘ అధ్యక్షురాలు ఉమాదేవి, నేతలు భాస్కర్ రెడ్డి, ముత్యాల రెడ్డి, కేశవ రెడ్డి, తిమ్మన్న, మధుసూదన్ రెడ్డి, వెంకటరెడ్డి, మారుతి, గోపాల్, కరుణాకర్, సర్పంచ్ లు, ఎంపీటీసీ, వైస్సార్సీపీ నాయకులు, ఈఓఆర్డీ మాధవ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పాల్గొన్నారు.

## ఓట్లతో ఆశీర్వదించండి.. అభివృద్ధిలో

# అండగా ఉంటా

### ఆసరా సభలో ఎంపీ తలారి రంగయ్య



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఆశీర్వదించండి, అభివృద్ధిలో మీకు అండగా నిలబడతానని అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య మంగళవారం కుందుర్పిలో అన్నారు. కుందుర్పి గ్రామ సర్పంచ్ మారుతీశ్వరి రామమూర్తి అధ్యక్షతన స్థానిక వైయస్సార్ క్రాంతి కార్యాలయం ముందు భాగంలో వైయస్సార్ రాష్ట్ర నాలుగవ విడత ప్రారంభ సభ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు కళ్యాణదుర్గం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వల అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలిసింది వ్యక్తిగా ప్రజలకు అవసరమైన అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి కులమత రాజకీయాలతో సంబంధం లేకుండా వాటి ఫలాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసిన ఘనత రాష్ట్రముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. జరగబోయే అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను పార్లమెంట్ అభ్యర్థిగా శంకర్ నారాయణ పోటీ చేస్తున్నామని ఓట్లేసి మీరు ఆశీర్వదించాలని గెలిచిన తర్వాత అభివృద్ధిలో మీకు అండగా నిలబడతామని తెలిపారు. నియోజకవర్గంలో ఆసరా ద్వారా 150 కోట్ల రూపాయలు మహిళలు అందించామన్నారు. మహిళలు ఆర్థికంగా బాగున్నప్పుడే ఆ కుటుంబం అన్ని రకాలుగా ఎదిగే అవకాశం ఉందని గుర్తించిన జగన్ మోహన్ రెడ్డి మహిళా రిజర్వేషన్ తో పాటు అనేక సంక్షేమ ఫలాలకు మహిళలను అధిపతులు చేశారన్నారు. అందులో భాగంగానే మహిళాసంఘాల సభ్యులు చేసిన అప్పులను నాలుగు విడతల్లో జగన్మోహన్ రెడ్డి వారి ఖాతాలో జమ చేశారన్నారు. ప్రజా సమస్యలపై లోక్ సభలో గళంవిప్పిన తాను నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా 250 కోట్లతో తుంకూర్ వరకు రైల్వేలైన్‌కు, కన్నేపల్లి బ్రిడ్జికి 30కోట్లు, రోడ్లు, తాగునీటి కోసం అనేక కోట్లు నిధులు వెచ్చించామన్నారు. మండలంలో పలుగ్రామాల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను అందించారు. కుందుర్తి మండలంలో వైయస్సార్ క్రాంతి పథకం మరియు గ్రంథాలయాల మరుగుదొడ్లు నిర్మాణం కోసం 12 లక్షల రూపాయలు నిధులను అందిస్తున్నట్లు తెలియజేశారు. వ్యాపారస్తులు ఎన్నికల్లో నిలబడితే కేవలం వారిఅభివృద్ధి మాత్రమే చేసుకుంటారని గుర్తుచేశారు. అనంతరం మండలంలో నాలుగో విడత ఆసరా కింద 848 మహిళా సంఘాలలోని 8179 మహిళలకు ఆరుకోట్ల ఒకలక్షడెబ్బేఎనిమిదివేల రూపాయలు చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి రాధాస్వామి, ఎంపీపీ కమలా నాగరాజు ఐకెపి ఏపి రాధారాణి, మండల ఉపాధ్యక్షులు శ్రీలక్ష్మీ అజయ్ బాబు, భీం రెడ్డి, కోఆప్షన్స్ మూజిసాబ్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, వైసీపీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నింగప్ప, సచివాలయ మండల కన్వీనర్ ఈ రాము, వైసీపీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, ముస్లిం మైనార్టీ జిల్లా నాయకులు అతావుల, ఎంపీటీసీ గంగమ్మ హనుమంతరాయుడు, కుందుర్పి సచివాలయ కన్వీనర్ నాగలక్ష్మి, డీలర్ల సంఘం నాయకులు బొమ్మలింగ, లోకేష్ కిష్ట, రాజు, తిప్పయ్య ఏపీఎం హుస్సేన్, అమ్మమండల సమైక్య అధ్యక్ష, కార్యదర్శులు రుక్మిణి, భాను, జీవిత గ్రామాల నుంచి వేలాది మంది మహిళలు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కళ్యాణమస్తు,

# వైఎస్సార్ షాదీ తోఫా ప్రారంభం

### అర్హు లైన 523 మంది లబ్ధిదారులకు రూ.3.97 కోట్ల లబ్ధి

### జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:**

తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వైఎస్సార్ కళ్యాణమస్తు , వైఎస్సార్ షాదీ తోఫా కింద అక్టోబర్, డిసెంబర్ - 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేసే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని విసి హాల్ నుంచి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్ పర్సన్ మీసాల రంగన్న, ఎడిసిసి బ్యాంకు చైర్ పర్సన్ లిఖిత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ఉమాదేవి, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ మేడా రామలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, లబ్ధిదారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ జిల్లాలో వైఎస్సార్ కళ్యాణమస్తు వైఎస్సార్ షాదీ తోఫా కింద అక్టోబర్, డిసెంబర్ - 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 523 మంది లబ్ధిదారులకు రూ.3.97 కోట్ల లబ్ధి కలగడం జరిగిందన్నారు. ఎస్సీ కేటగిరీ (ఇంటర్ క్యాస్ట్ కింద ముగ్గురు) కింద 138 మంది లబ్ధిదారులకు 1 కోటి 41 లక్షల 60 వేల రూపాయలు లబ్ధి కలగడం జరిగిందన్నారు. ఎస్టీ కేటగిరీ కింద 14 లబ్ధిదారులకు 14 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు.

బీసీ కేటగిరీ కింద (ఇంటర్ క్యాస్ట్ కింద 3 మంది) 261 మంది లబ్ధిదారులకు 1 కోటి 32 లక్షల 75 వేల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు.

మైనారిటీ కేటగిరీ కింద (ఇంటర్ క్యాస్ట్ కింద ఇద్దరు) 91 లబ్ధిదారులకు రూ.93.40 లక్షల లబ్ధి కలిగిందన్నారు. వికలాంగుల కేటగిరీ కింద 10 మంది లబ్ధిదారులకు 15 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. బిఓసిడబ్ల్యూడబ్ల్యూబి కింద ఒకరికి 40 వేల రూపాయల లబ్ధి కలిగిందన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, దివ్యాంగుల కుటుంబాలలోని ఆడపిల్లలకు వైఎస్సార్ కళ్యాణమస్తు కింద, ముస్లిం మైనారిటీ వర్గాల ఆడపిల్లలకు వైఎస్సార్ షాదీ తోఫా కింద ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అర్హులైన లబ్ధిదారుల ఖాతాలలోకి నేరుగా ఆర్థిక సహాయాన్ని జమ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు రూ.3.97 కోట్ల మెగా చెక్ ను జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్ పర్సన్, తదితరులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు తమ అభిప్రాయాలను తెలియజేశారు.

# సమయానికి స్పందించిన ఫైర్ సిబ్బంది

- కాలిపోతున్న వస్తు సామాగ్రిని కాపాడిన ఫైర్ సిబ్బంది
- ప్రజలు ఫోన్ చేస్తే.. వెంటనే స్పందిస్తాం : ఫైర్ ఆఫీసర్ మన్సూర్



కదిరి, మేజర్‌న్యూస్ : వేసవి కాలం కావడంతో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకొనే అవకాశం ఉందని, ప్రమాదాలు సంభవిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని కదిరి ఫైర్ ఆఫీసర్ యు. మన్సూర్ తెలిపారు. మంగళవారం కదిరి పట్టణ సమీపంలోని గట్ల వద్ద టిడ్కో ఇళ్ల వద్ద గుర్తు తెలియని వ్యక్తులు గడ్డికి నిప్పు పెట్టడంతో అగ్ని ప్రాకుతూ పైపులకు నిప్పు ప్రాకడంతో కాలిపోతున్న విషయాన్ని ఆ రోడ్డు పై వెళ్తున్న వాహనదారులు కదిరి ఫైర్ స్టేషన్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఫైర్ ఆఫీసర్ మన్సూర్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. సకాలంలో స్పందించిన ఫైర్ సిబ్బంది వెంటనే చేరుకొని మంటలను ఆర్పివేయడంతో ఎలాంటి వాటిల్లలేదని, దీంతో ఆ ప్రాంత వాసులు ఫైర్ ఆఫీసర్ యు. మన్సూర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వేసవిలో దృష్టిలో ఉంచుకొని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎండ వేడిమికి మంటలు అంటుకొనే అవకాశం ఉందన్నారు. కదిరి నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటామని, ఏవైనా అనుకోని సంఘటనలు, అగ్ని ప్రమాదాలు జరిగే వెంటనే సమాచారం చేరవేస్తే క్షణాల వ్యవధిలో చేరుకొంటామని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణే తమ కర్తవ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫైర్ మెన్‌లు జి. ఉత్తమరెడ్డి, కె.వి. రమణనాయక్, జె. హరినాథరావు, కె. రవీంద్ర, సి.విజయ్‌భాస్కర్, జె. ఆంజిన్ప ఉన్నారు.

## పట్టణ టిడిపి బిసి అధ్యక్షుడుగా బూదురు తిప్పేస్వామి

రాయదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : టిడిపి రాయదుర్గం పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడిగా బూదూరు తిప్పేస్వామిని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివా సులు నియమించారు. మంగళ వారం



సాయంత్రం ఆయన పట్టన బిసి సెల్ కమిటీని విడుదల చేశారు. ప్రధాన కార్యదర్శిగా ఏటూరి కుమార్, ఉపాధ్యక్షులుగా సరళ నాగరాజు, వగ్గ చన్నవీర, నాయకుల తమ్మన్నలను నియమించారు. కార్యనిర్వహాక కార్యదర్శులుగా కొండాపురం శ్రీరాములు, నాయకుల విజయ కుమార్, నాయకుల గోవింద్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు పూజారి తిప్పయ్య, జిల్లా అధికార ప్రతినిధి పొరాల్ల పురుషోత్తం, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు కద్దిపుడీ మహబూబ్ బాషా,జిల్లా బిసి సెల్ పొరల్ల దనార్జున,భలే శంకర్, రావుత్ రాజశేఖర్, వేణు, ఏల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## శివ స్వాములకు విరాళం..

రాయదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : శివ మాలాధారణ స్వాములకు వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో అధ్యక్షులు ఇతర సభ్యులు శివ స్వాములకు విరాళం వితరణ చేశారు. మంగళవారం రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ



సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప ను శివ మాలాధారణ స్వాములు కలిసి పూజలు తదితర అంశాలపై ఆయనకు వివరిం చారు. మాల ధారణ స్వాములు తెలిపిన అంశాలపై సంతృప్తి చెందిన ఆయన ఆ సేవా సమితి కార్యదర్శి ఎన్.టి సిద్ధప్ప, ఉపాధ్యక్షులు మలకన్న ఇతర సభ్యులతో చర్చించి అన్న సంతర్పణ కోసం మాలాధారణ శివ స్వాములకు రూ.10100లు విరాళం అందజేశారు. తాము విరాళం అడిగిన వెంటనే వెంటనే వాల్మీకి సంక్షేమ సేవా సమితి కమిటీ సభ్యులతో చర్చించి ఆ సంఘం తరఫున అన్నసంతర్పణకు విరాళం అందించి నందుకు శివ మాలాధారణ స్వాములు కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

అమడగూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నేడు ( బుధవారం) ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లా డుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రజా సమస్యలు పురస్కా రానికి వేదికైనా మండల సర్వసభ్య సమావేశంలో ప్రజా సమస్యలను చర్చిం చేందుకు ఈ కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు , అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన సూచించారు.

# నిరీక్షణ తప్పదా?

- టిడిపి అభ్యర్థుల ఎంపికలో సాగదీత
- టిడిపిలో పోటీ ఎక్కువ ఉండడమే కారణమా
- గరం గరంగా సత్యసాయి జిల్లా రాజకీయం

ధర్మవరం మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల ఎంపికకు మరికొన్ని రోజులు నిరీక్షణ తప్పదా అంటే అవుననే సమాధానం ఆ పార్టీ వర్గాల నుంచి వ్యక్తమవుతోంది. సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీకి కంచుకోట. జిల్లాలో ఆరు అసెంబ్లీ స్థానాలు ఉండగా కేవలం రెండు నియోజకవర్గాల్లోనే అభ్యర్థులను అంతర్గతంగా ప్రకటించింది. మిగిలిన నాలుగు నియోజకవర్గాల్లో పోటీ ఎక్కువ ఉండడం పొత్తులో భాగంగా టిడిపి తో ఇప్పటికే జనసేన కలిసిపోగా బిజెపి కూడా కలవడానికి సంకేతాలిస్తుండడంతో అభ్యర్థుల ఎంపిక మళ్లీ మొదటికొచ్చింది. ఈనెల 14 లేదా 15న టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థులను ప్రకటిస్తారనుకున్న తరుణంలో బిజెపి కూడా జతకట్టడానికి సమాయాత్త మయ్యే పరిస్థితి కనపడటంతో అభ్యర్థుల ఎంపికకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఆ మూడు పార్టీల మధ్య సయోధ్య కుదిరితేనే తప్ప ఒక కొలిక్కి వచ్చే పరిస్థితి కాన రావడం లేదు.

### ఆశావహుల్లో నరాలు తెగే ఉత్కంఠ..

సత్య సాయి జిల్లా ఆయా నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేయాలనుకున్న ఆశావహుల్లో మాత్రం తీవ్ర ఉత్కంఠ తప్పడం లేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై విపరీతమైన ఎదురుగాలి విస్తుండడంతో ఎలాగైనా సీట్ దక్కించుకుంటే విజయం వెన్నంటే వస్తుందన్న ధీమాతో ఆశావహులు టిక్కెట్లు దక్కించుకోవడానికి చేయని ప్రయత్నం అంటూ లేదు. సత్య సాయి జిల్లాలో ఆరు నియోజకవర్గాలు ఉన్నాయి. హిందూపురం కదిరి మడకశిర ధర్మవరం పుట్టపర్తి పెనుగొండ నియోజకవర్గం ఉన్నాయి. అయితే టిడిపి అధిష్టానం హిందూపురానికి నందమూరి బాలకృష్ణ కదిరికి కందికుంట వెంకటప్రసాదులను ఎంపిక చేసింది. మిగిలిన నాలుగు నియోజకవర్గాల్లో ఎంపిక చేయాల్సి ఉండగా అక్కడ పోటీ ఎక్కువగా ఉండడం కూడా అధిష్టానం కొంతమేర నాన్చుడు ధోరణిలో అవలంబిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ జిల్లాలో ఒక సీటును జనసేన బిజెపి పార్టీలు ఆశిస్తున్నట్టు తెలుస్తోంది. ప్రధానంగా ధర్మవరం సీటును ఈ రెండు పార్టీలు దక్కించుకోవడానికి తమ వంతు ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి. ఇప్పటికే టిడిపి ఇన్చార్జిగా పరిటాల శ్రీరామ్ నియోజకవర్గ కార్యకర్తలకు గత నాలుగున్నర సంవత్సరం నుంచి అండగా నిలిచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. అయితే బిజెపి టిడిపి తో జత కడితే ధర్మవరాన్ని ఆశించే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ధర్మవరం నుంచి పోటీ చేయాలని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ చేయని ప్రయత్నం అంటూ లేదు. పుట్టపర్తిలో టిడిపి తరపున పోటీ చేయడానికి పలువురు పోటీ పడుతున్నారు. ఇక్కడ వడ్డెర్లు అధికంగా ఉన్నారని తమ వర్గానికే టీడీపీ టికెట్ ఇస్తే గెలుపొందామని ఆది స్థానం ముందు ఆ సంఘం అభ్యర్థిస్తోంది. కాగా పల్లె కుటుంబం పైనే అధిష్టానం మొగ్గు చూపుతున్నప్పటికీ పల్లె రఘునాథ్ రెడ్డి కోడలు సింధుజ ను పరిగణలోకి తీసుకోవడం ద్వారా అటు మహిళను ఇటు యువతకు ఇచ్చినట్లు అవుతుందని అధిష్టానం భావిస్తోంది. పుట్టపర్తిలో పల్లె కుటుంబం నుంచే అధిష్టానం అభ్యర్థిని ఎంపిక చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పెనుగొండలో కూడా ప్రధానంగా టిడిపి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే, బి.కె పార్థసారథి టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి సవిత మధ్య టికెట్ విషయంలో పోటాపోటీ నెలకొంది. వీరిద్దరూ కాకుండా కురుబ కృష్ణమూర్తి కూడా టిడిపి టికెట్ కోసం తమ వంతు కృషి చేస్తున్నారు. మడకశిర ఎస్సీ నియోజక వర్గ కావడం తో ఇక్కడ కూడా పోటీ తీవ్రస్థాయిలోనే ఉంది. ఈరన్న 2014లో టిడిపి తరఫున గెలిచి 2019లో వైసీపీ చేతిలో ఓటమిపొందారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ పోటీ చేసి గెలుపొందాలని ఆశిస్తున్నారు. మడకశిరలో బీసీ వర్గానికి చెందిన ప్రముఖ నాయకుడు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి తో విభేదాలు ఉన్నాయి. దీంతో తిప్పేస్వామి మరో వ్యక్తిని బలపరిచేందుకు సన్నద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. అధిష్టానం ఈరన్న వైపే మొ గ్గు చూపుతున్నప్పటికీ తిప్పేస్వామి అభ్యంతర వ్యక్తం చేస్తుండడంతో ఇక్కడ అభ్యర్థిని ఎంపిక చేయడంలో ఆలోచనలో పడినట్టు తెలుస్తోంది. టిడిపి జనసేన బిజెపిల మధ్య అవగాహన కుదిరితే తప్ప అభ్యర్థుల ఎంపిక ముందుకు సాగని పరిస్థితి ఇక్కడ నెలకొంది.

# భారీగా కర్నాటక మద్యం పట్టివేత

- ఒకరి అరెస్టు... 1872 కర్నాటక టెట్రా పాకెట్లు, కారు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన కళ్యాణదుర్గం డీఎస్పీ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు కర్నాటక మద్యంపై కంబదూరుపోలీసులు ఉక్కుపాదం మోపారు. కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసుల పర్యవేక్షణలో కంబదూరు ఎస్సై పి.వై ఆంజనేయుల ఆధ్వర్యంలో జిల్లా స్పెషల్ పార్టీ సిబ్బంది , కంబదూరు పోలీసులు కర్తనపర్తి క్రాస్ వద్ద ఈరోజు మధ్యహ్నం సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఆసందర్భంగా టొయోట కారులో ఐదుగురు వ్యక్తులు వచ్చారు. పోలీసుల తనిఖీలను గుర్తించి వారిలో నలుగురు వ్యక్తులు పరారయ్యారు. తిప్పేపల్లికి చెందిన అనిల్ పట్టుబడ్డాడు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన 20 మద్యం బాక్సులు సీజ్ చేశారు. మొత్తం 1872 కర్నాటక టెట్రా పాకెట్లు ఉన్నాయి. కారుతో సహా వీటిని స్వాధీనం చేసుకున్నారు. పరారైన నలుగురి అరెస్టు కోసం పోలీసులు యత్నిస్తున్నారు. వై ఎన్ ఎస్ కోట



నుండి కర్నాటక మద్యంను కొనుగోలు చేసి కంబదూరు, కనగానపల్లి మండలాలలో అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకోవాలని ప్రయత్నించి పోలీసులకు చిక్కారు. కంబదూరు పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కంబదూరు ఎస్సై పి.వై ఆంజనేయుల ఆధ్వర్యంలో జిల్లా స్పెషల్ పార్టీ సిబ్బంది కంబదూరు పోలీసులను జిల్లా ఎస్పీ గారు అభినందించారు.

## దాడి చేసిన వాళ్లపై చర్యలు తీసుకోవాలి

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : ఆంధ్రజ్యోతి స్టాఫ్ కెమెరామెన్ శ్రీకృష్ణ పై జరిగిన దాడినీ ఖండిస్తూ నిందితులపై చర్యలు తీసుకునేలా చూడాలని మండల తహసిల్దార్ హనుమాన్ నాయక్ కు మండల విలేకరుల బృందం మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈనెల 18న రాప్తాడులో జరిగిన సిద్ధం సభలో వైసిపి కి చెందిన అల్లరి మూకలు శ్రీకృష్ణపై దారుణంగా దాడికి పాల్పడ్డారని దాడికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విలేకరుల బృందం ఆ సంఘం కార్యదర్శి వార్త నారాయణస్వామి, మనం కృష్ణ, ఆంధ్రజ్యోతి శశి భూషణ్ రెడ్డి, సూర్య రవి, స్వతంత్ర టీవీ రాము,ఈనాడు లక్ష్మీనారాయణ, ప్రజాశక్తి పెద్దన్న, ఎస్టిడి న్యూస్ వెంకటేష్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'మళ్లీ మన మడకశిర'

రొళ్ల, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా మళ్లీ మన మడకశిర కార్యక్రమాన్ని ప్రారంభించారు. సిడబ్ల్యూసి మెంబర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి, డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే సుధాకర్ రోల్ల మండల కన్వీనర్ ఎస్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం నియోజకవర్గ పరిధిలోని రోళ్ళా మండలం రత్నగిరి పంచాయతీ బాజెయ్యపాలెంలో మళ్లీ మన మడకశిర కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాండురంగారెడ్డి, ఓ నాగరాజు ,జగన్నాథం గంగప్ప తదితర నాయకులు పాల్గొన్నారు.



# ప్రతి ఇంటికి తాగునీటిని అందిస్తాం

**- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని ప్రతి గ్రామములో ప్రతి ఇంటికి తాగునీటిని అందిస్తామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పోతుల నాగేపల్లి లేఅవుట్ లోని జగనన్న హౌసింగ్ కాలనీలో జలజీవన్ మిషన్ పథకం కింద రూ.7.35కోట్లతో చేపట్టిన రక్షిత తాగునీటి పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత టిడిపి హయాంలో ధర్మవరం ప్రాంతంలో నీళ్ల కోసం ట్యాంకుల వద్ద మహిళలు కొట్టుకున్న సందర్భాలు చాలా ఉన్నాయని, ఏ అర్ధరాత్రి వచ్చే ట్యాంకర్ల కోసం నిద్రలు మాని ఎదురుచూసిన సందర్భాలను వారు గుర్తు చేశారు. తాను ఎమ్మెల్యేగా వచ్చిన తర్వాత పట్టణంలో తాగునీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చూపడం జరిగిందన్నారు. పోతుల నాగేపల్లి జగనన్న కాలనీలో పేదలకు ఇళ్ల పట్టాలను, తగిన వసతి సౌకర్యాలను కూడా కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల పట్టాలను ఎవరూ కూడా అమ్ముకో రాదని వారు సూచించారు. అదేవిధంగా ఆ ఇంటి పట్టాలను రిజిస్ట్రేషన్ చేయించడం జరుగుతుందని తెలిపారు. పిల్లల భవిష్యత్తు కోసం వాటిని కాపాడుకోవాలని తెలిపారు. ధర్మవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో



తాను పనిచేస్తున్నట్లు వారు తెలుపుతూ, ఇక్కడి ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు తన శక్తి వంచనమేరా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ ఆర్ డబ్ల్యు. ఎస్ రషీద్ ఖాన్, డి.ఇ. శాంతన్న, ఏ ఈ. ప్రసాద్,పోతుల నాగేపల్లి సర్పంచ్ మౌనిక రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరాంరెడ్డి, కౌన్సిలర్లు చందమూరి నారాయణరెడ్డి, మేడాపురం వెంకటేష్, వెంకట్రాముడు, పురుషోత్తం రెడ్డి, సీనియర్ నాయకులు బాల్రెడ్డి, సానే నర్సింహారెడ్డి, చాంద్ బాషా, ఉడుముల రామచంద్ర, అమీర్ భాష, నర్సిరెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా విధులను నిర్వర్తించాలి

**- ఆర్డీవో, ఈఆర్వో ఎం వెంకటశివరాం రెడ్డి**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పారదర్శకతో కూడిన విధులను బిఎల్వోలు బిఎల్ఏలు నిర్వర్తించి ఓటర్ జాబితాను తయారు చేయాలని ఆడియో ఎం వెంకట శివ రామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆర్డిఓ ఛాంబర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం వెంకట శివరామిరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరికి, అర్హత కలిగిన వారందరికీ ఓటు హక్కును కల్పించాలని, ఎక్కడా ఎటువంటి పొరపాట్లకు తాగు ఇవ్వకుండా ఖచ్చితమైన ఓటరు జాబితాను తయారు చేయవలసిన బాధ్యత బి ఎల్ ఓ, బి ఎల్ఏ దే న ని తెలిపారు. గత కొన్ని నెలలుగా ఫారం-6,7,8 లలో అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, సరి అయిన విచారణతో కచ్చితంగా సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. బి ఎల్ ఏ లు, బి ఎల్ వోలు సమన్వయంతో పని చేసినప్పుడే, అందరికీ సమ న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈనెల 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఉదయం 9 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు డిఎల్ఓ లు, బి ఎల్ ఏ లు సమన్వయంతో నిర్వహించాలని తెలిపారు.



ఈ ఓటు నమోదు కార్యక్రమంలో బదిలీలు చేర్పులు తొలగింపులు సవరణలు విషయములో అన్ని పార్టీల వారు తమ సహాయ సహకారాలను అందిస్తూ, మంచి ఓటరు జాబితాను తయారు చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాంబాబు, అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, డీఏవో రమేష్ బాబు, వైయస్సార్సీపి, టిడిపి, బిజెపి, జనసేన, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మంత్రికి అడుగడుగునా నీరాజనం



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** నగర పంచాయతి పరిధిలోని బోయ పేట, అర్బన్ కాలనీలలో మంగళవారం ఆత్మీయ పలకరింపు కార్యక్రమంను రాష్ట్ర మంత్రి ఉషశ్రీ చరణ్ చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి దంపతులు వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసి పూజలు చేశారు. అనంతరం ప్రజలతో మమేకమై జగన్ అన్న ప్రవేశ పెట్టిన పథకాలను వివరిస్తూ ఈ పథకాలు ఇలాగే కొనసాగాలి అంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగన్ అన్నను గెలిపించుకోవాలని, చంద్రబాబు చెప్పే అసత్య హామీలను నమ్మొద్దని, టీడిపి వాళ్ళు వచ్చి ఓటు అడిగితే ఇప్పుడు జగన్ అన్న ప్రభుత్వంలో అందుతున్న పథకాలను వివరిస్తూ, 2014లో చంద్రబాబు చేస్తాను అని చెప్పిన మ్యానిఫెస్టో అడిగి నిలదీయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి, పెనుకొండ నియోజకవర్గ అభ్యర్థి ఉషశ్రీ చరణ్, మంత్రి భర్త చరణ్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ ఉమర్ పారుక్, వైస్ చైర్మన్ సునిల్, కౌన్సిలర్ పుష్పం సుధాకర్ రెడ్డి, జడ్పీటీసీ శ్రీరాములు, ఎంపీపీలు వెంకటరత్నం, రామమోహన్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు నలపరెడ్డి కృష్ణారెడ్డి, ఇస్లాపురం సింగిల్ విండో అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, కౌన్సిలర్ రఘునాథ్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా ఉంటాం

**- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ ప్రజలకు అన్నివేళలా అండగా ఉంటామని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ధర్మవరం టౌన్ రూరల్ బత్తలపల్లి మండలాలకు సంబంధించిన బూత్ కమిటీ సభ్యులతో వారు సమావేశాన్ని నిర్వహించారు. అదేవిధంగా "నా సేన కోసం- నా వంతు" అనే కార్యక్రమంలో జనసేన పార్టీ కోసం వారు ఒక లక్ష రూపాయలను పార్టీకి విరాళంగా అందించారు. అదేవిధంగా నియోజకవర్గం మొత్తం మూడు లక్షల 6 వేల రూపాయలను జనసేన పార్టీకి విరాళంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందజేసినందులకు వారు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం చిలక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నా సేన కోసం నా వంతు క్రౌడ్ ఫండింగ్ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పిలుపునిచ్చారు. అంతేకాకుండా జనసేన పార్టీ కోసం బ్యాంకు ఖాతాకు అనుసంధామైన క్యూఆర్ కోడ్ను స్కాన్ చేసి ఫోన్ పే ద్వారా గాని, గూగుల్ పే ద్వారా గాని, పేటీఎం ల ద్వారా గాని విరాళాన్ని అందించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉచిత న్యాయ సేవా సదస్సు..

**రామగిరి మేజర్ న్యూస్:** కనగానపల్లి మండలం ముత్తుకుంట్ల గ్రామంలో మంగళవారం మహిళా శక్తి సొసైటీ అధ్యక్షురాలు వహీదా ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవా సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా సొసైటీ పాలకవర్గం సిబ్బంది, గృహహింస, బాల్య వివాహాల



వల్ల మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఆ ఇబ్బందులను ఎలా పరిష్కరించాలి ఎలాంటి చట్టాలు ఉన్నాయి అనే అంశాల మీద అవగాహన కల్పించి నాటిక వేయడం జరిగింది అలాగే సొసైటీ ప్రధాన కార్య నిర్వహణ అధికారి అయిన శ్రీ కవిత సమాజంలో మహిళల యొక్క పాత్ర గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహాశక్తి సీఈవో రమీజా, టింబక్టు కలెక్టివ్ సుకన్య , గౌరీ తదితరులు హాజరు కావడం జరిగింది.

# రొద్దం జూనియర్ కళాశాల వద్ద సెల్ఫీ ఛాలెంజ్

**-సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుల్దు బికె పార్థసారథి**





**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండల కేంద్రం నందు జూనియర్ కళాశాల వద్ద సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బికె పార్థసారథి సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. ఈ ఆయన సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో గ్రామ గ్రామాన పాఠశాలలు, ప్రతి ఏడు కిలోమీటర్లకు చొప్పున ఉన్నత పాఠశాలలు ఘనత తెలుగుదేశం పార్టీది ప్రభుత్వానిదని కొనియాడారు, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని తీసుకువచ్చి పేదల పిల్లలు లక్షలు జీతాలు తీసుకువచ్చే విధంగా తీర్చిదిద్దిన గొప్ప నాయకుడు చంద్రబాబు నాయుడు అని దేశ విదేశాల్లో ఆంధ్రప్రదేశ్ కీర్తిని పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిది అన్నారు. ఈ కార్యక్రమం కన్వీనర్ నరహరి, తెలుగు యువత ఉపాధ్యక్షుడు ఈ శ్రీ హరీష్, చంద్రశేఖర్ నాయుడు,అశ్వత్త నారాయణ, వాల్మీకి చంద్రశేఖర్, ఈడిగ శ్రీనివాసులు, మురళి, అక్బర్, చంద్రశేఖర్, పెద్ద చిక్కల రెడ్డి, హనుమంతప్ప, దాసరి రామాంజి, దాసరి కనుమప్ప, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 21నుండి 'ప్రజాపోరు యాత్ర'

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాల మేరకు శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు జివిఎం శేఖర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజాపోరు యాత్ర పెనుగొండ అసెంబ్లీ ఇంచార్జ్ కన్వీనర్ ఎనుముల రామకృష్ణ, కో-కన్వీనర్లు అంగడి రామాంజనేయులు, ఈశ్వర్ రెడ్డి వీరి



ఆధ్వర్యంలో 21వ తేదీ నుండి 29వ తేదీ వరకు ప్రజా పోరు కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ ఎం రవి, సీనియర్ నాయకులు హనుమంతు యాదవ్, మండలాధ్యక్షుడు మధుసూదన్, పట్టణాధ్యక్షుడు సుభాష్ చంద్రబోస్, జిల్లా మహిళా నాయకురాళ్లు. సుభద్రమ్మ, ముత్యాలమ్మ, ఓబీసీ నాయకుడు గోవిందరాజులు పాల్గొన్నారు.

# ఘనంగా భగీరథ విగ్రహ వార్షికోత్సవం

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని భగీరథ సర్కిల్లో ఏర్పాటు చేసిన భగీరథ విగ్రహ మూడవ వార్షికోత్సవాన్ని ఉప్పర (సగర) కులస్తులు ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పర సంఘ అధ్యక్షులు రామచంద్ర, సింగల్



విండో అధ్యక్షులు కొల్లప్ప, గోపాలకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలగోపాల్, ఉప్పర సగర కార్పొరేషన్ డైరెక్టర్ ఎం నరసింహప్ప, నల్లప్ప, నరసింహప్ప, మరియు కబాబ్ అంజి, నారాయణ, రామచంద్ర, కిష్టప్ప, రవి, నరసింహులు, కొండన్న, ఆనంద్, బాలు, తదితర ఉప్పర కురస్తులు పాల్గొన్నారు.

# వైసీపీ గూండాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**చెన్నై కొత్తపల్లి,మేజర్ న్యూస్:** ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కెమెరామెన్ శ్రీకృష్ణ పై దాడి చేసిన వైసిపి గుండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల విలేకరులు డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్ ఎదుట ఆంధ్రజ్యోతి రిపోర్టర్ పై దాడికి నిరసన తెలిపారు. అనంతరం డిఎస్పి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల విలేకరులు మాట్లాడుతూ నిస్వార్థంతో పనిచేస్తున్న పాత్రికేయులపై దాడులు



చేయడం అమానుషమని అన్నారు. .ఈ దాడికి పాల్పడ్డ వారిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణపై దాడిని తీవ్రంగా ఖండించిన బెస్తలు



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : భీష్మ ఏకాదశి సందర్భంగా బెస్త సేవా సంఘం పట్టణ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. గంగమ్మ తల్లి బిడ్డ అయిన భీష్ముడిని బెస్త లో కుల ఆది గురువు గా బెస్త కులస్తులు కోలుచుకుంటారు,అయన జయంతి ని భీష్మ ఏకాదశి జరుపుకోవడం జరుగుతుంది భీష్ముడి చిత్రపటానికి పూలమాలలు వేసి బెస్త కులస్తులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు జ్యోతి చంద్రశేఖర్ మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గం మొన్న జరిగిన వైసిపి సిద్ధం బహిరంగ సభలో ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ బెస్త కృష్ణ పై కొంత మంది వైసిపి వ్యక్తులు విచ్చలవిడిగా దాడి చేయడం హీనమైన చర్య. ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా పని చేస్తున్న పత్రిక విలేకర్ల పైన దాడి చేయడం తగదన్నారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి బాధిత మీడియా ప్రతినిధి బెస్త శ్రీ కృష్ణకి న్యాయం చేకూరేలా చేయాలని, భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా యస్.పి మాధవరెడ్డి కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బెస్త సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బెస్త చలపతి, ట్రెజరీ కృష్ణమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ జ్యోతి ప్రసాద్, కదిరి వెంకటేష్,రాజశేఖర్, పట్టణ అధ్యక్షులు బెస్త జైసాయి, కేశవా, సాయిరాం, రవికుమార్, గురుశేఖర్, ప్రతాప్, అనీల్ , రవి తదితర బెస్త కులస్తులు పాల్గొన్నారు.

## వాలంటీర్లను సన్మానించిన ఎమ్మెల్యే



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రం లోని ఎంపీ డీవో కార్యా లయం నందు ఉత్తమ సేవలందిం చిన వాలం టీర్లకు ఎమ్మెల్యే పివి సిద్ధారెడ్డి నగదు బహు మతు లు అందజేసి సన్మానిం చారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ ముఖ్యమం త్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన కేవలం ఏడాది కాలంలోనే తాను పాద యాత్రలో ఇచ్చిన ప్రతి అంశాన్ని పరిగణలోకి తీసుకొని అనేక సంక్షేమ కార్య క్రమాలను చేపట్టార న్నారు. వీటన్నిటిని కూడా గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థల ద్వారా వాలంటీరులైన మీ ద్వారా ప్రతి పథకాన్ని అమలుప రుస్తున్నారన్నారు. ప్రతి వ్యక్తి యొక్క అవసరాలు తెలు సుకుని వారికి ఏమి అవసరమో వాటిని తక్షణమే ప్రభు త్వం నుండి అందచేయడంలో వాలంటిర్లైన అయిన మీరు ముం దుంటారన్నారు. వాలంటీర్ల సేవలను గుర్తించిన ప్రభుత్వం ప్రతి ఏడాది కూడా ఉత్తమ సేవలందించిన ప్రతి ఒక్కరికి కూడా సేవ వజ్రా, సేవా రత్న మరియు సేవ మిత్ర అవార్డులతో సత్కరిం చుకుంటున్నామన్నారు. రాబోయే రోజుల్లో వాలంటీర్లందరు జగన న్న చేపట్టిన ప్రతి కార్యక్రమం కూడా ప్రజల్లోకి తీసుకెళ్లేం దుకు ఉత్సాహంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు శ్రీనివాసులు నాయుడు, బిఎస్ తబ్రోజ్ ,వాలంటీర్లు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్‌పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : రాప్తాడులో సీఎం జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన సిద్ధం సభ కార్యక్రమంలో న్యూస్ కవర్ చేయ డానికి వెళ్లిన ఏబీఎన్, ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయా లని మంగళవారం జనసేన, సిపిఎం, కాంగ్రెస్, తెలుగుదేశం నాయకులు అంబేద్కర్ కూడలిలో రాస్తారోకో చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ ఇప్పటికైనా ఏబీఎన్ ఫోటోగ్రాఫర్ పై దాడి చేసిన అల్లరి మూకలను ప్రభుత్వం వెంటనే, అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికివినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జనసేన ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, మేకల ఈశ్వర్, సతీష్, శీన, దివాకర్ రెడ్డి, సిపిఎం నాయకులు శ్రీరాములు, తెలుగుదేశం నాయకుల షబ్బీర్, తెలుగు యువత నాయకులు ఓబులరెడ్డి, సీనా, కాంగ్రెస్ నాయకులు రామాంజనేయులు పలువురు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల నిరసన : తహశీల్దారుకు వినతి

నల్లమాడ, మేజర్ న్యూస్ :వైసీపీ అధ్వర్యంలో నిర్వహించిన సిద్దం సభ లో ఆంధ్రజ్యోతి జర్నలిస్ట్, ఫోటోగ్రాఫర్ పై వైసిపి అల్లరి మొక్కలు దాడి చేయడానికి మండల జర్నలిస్టులు టిడిపి నాయకులు తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఇలాంటి ఆటవిక ఘటనలు పునరా వృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూన్న ఆంధ్రజ్యోతి విలేకర్ మహమ్మద్ వలి, గంగులయ్య తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగభూషణ నాయుడు, పుట్ల రవీంద్ర, పల్లపు శ్రీరాములు, మంజునా థరెడ్డి . అరవింద్ కుమార్ , పల్లపు సాయి కుమార్, కిరణ్ కుమార్, పాపా రాయు డు, సాయికుమార్, క్రిష్టప్ప ,జనసేన నాయకులు రమేష్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అభ్యర్థి సుధాకర్‌ను గెలిపించాని ముమ్మరంగా ప్రచారం

మడకశిర మేజర్ న్యూస్ : రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా మడకశిర అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీలో వుంటున్న కరికెర సుధాకర్ ను ఆశిర్వదించి అందలం ఎక్కించాలంటూ కాంగ్రెస్ శ్రేణులు మంగళవారంప్రచారం చేపట్టారు. గతంలో కూడా సుధాకర్ ను గెలిపించి శాసన సభలో అడ్డుగు పెట్టించిన విధంగానే ఈ ఎన్నికల్లోను ఇతని గెలుపుకు అందరు సహకరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇంటింటా కరపత్రాల పంపిణీ చేసుకుంటూ ఎన్నికల ప్రచారం కు శ్రీకారం చుట్టారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ నీలకంతా పురం రఘువీరారెడ్డి గత మూడు రోజులుగా రొల్ల అగలి, మడకశిర మండల పరిధిలోని గ్రామపంచా యతీలకు చెందిన పార్టీ ముఖ్య నేతలు,కార్యకర్తలతో ప్రత్యేకసమావేశాలుఏర్పాటు చేసుకొని పంచాయతీల వారీగా చర్చించి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుధాకర్ గెలుపు కృషి చేయలని సూచనలిస్తూ ప్రణాళిక బద్దంగా ఎన్నికల వేళ ఓటర్ల ఆకట్టుకొనే విధంగ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తుండంగ మరో ప్రక్క పార్టీ కీలక నేతలు పట్టణంలో ప్రచారం ప్రతి ఇంటికి వెళ్తు అత్యర్థిస్తూ హొరెత్తిస్తున్నారు. ఈనేపథ్యంలోనే మంగళవారం



మడకశిర పట్టణానికి చెందిన పార్టీ నాయకులు ప్రచారానికి మునుపు తాయిత చంద్రమౌళెశ్వర దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం చేపట్టారు.

## చలో కదిరి పోస్టర్ల ఆవిష్కరణ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : హలో బంజారా ఛలో ఈ నెల 25న కదిరి సింహ గర్జన లక్ష మంది గిరిజ నుల సమా వేశం భారీ జనాబా తో ఓడిసి నుండి తీసుకు వెళ్లుటకు ఐఎం ప్లాయి మండల కమిటీ కార్యాచరణ సిద్ధం చేయడం జరిగిందని, ఏఐబిఎస్ఎస్ మండల కమిటీ సభ్యు లు పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ రే పటినుంది ప్రతి తండా నందు ప్రచారం చేయడం జరుగు తుందన్నారు. ఆర్థిక సహాయం సహకారం గురుంచి చర్చించారు. స్వచ్చందంగా టీచర్ శ్రీ, కే బాబు నాయక్ రూ,5000, రామకృష్ణ నాయక్ లైన్మెన్.రూ. 2000, కే, సతీష్ నాయక్ 1000, కే రమేష్ నాయక్ ట్రాక్టర్ 1500, బి చంద్ర శేఖర్ నాయక్ 1000లు జాతికోసం మేము న్నము అంటూ ఆర్థిక సహాయం చేయడం జరిగింది. వారికి సేవాలాల్ మహరాజ్ ఆశిషులు ఎల్లప్పుడూ ఉండాలన్నారు. ఈ సమావేశం లో జిల్లాకమిటి శ్రీ,కాలే నాయక్, రాంప్రసాద్ నాయక్ గోల్డ్ రవినా యక్, మండల కమిటీ రమణా నాయక్, లాల్కా రమేష్, టీచర్ బాలాజీ నాయక్, డి,సుధాకర్ నాయక్, రాము నాయక్, అంబులెన్స్ భాస్కర్ నాయక్, రమేష్ నాయక్, తిప్పేపల్లి వాసు నాయక్ నాగరాజు నాయక్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి చేరిక..

అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని మధు డి గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి 10 కుటుంబాలు చేరినట్లు డి బ్లాక్ అద్యక్షుడు త్యాగరాజు తెలిపారు. మధుడి గ్రామానికి చెందిన బలిజ హనుమంతరాయ,ప్రసన్న, వీరభద్రప్ప, దేవన్న,భరత్, గోవిందప్ప,తదితరులు మంగళవారం సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే సుధాకర్ సమక్షమములో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరినట్లు త్యాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా రఘువీరారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. లోకసభ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేస్తూ వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై ప్రజలు విసుగు చెందారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని వీడి వివిధ పార్టీలోకి వెళ్లిన అందరిని వెనక్కి తిరిగి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి మెంబర్ రఘువీరారెడ్డి,మాజీ ఎమ్మెల్యే సుధాకర్, మాజీ సర్పంచ్ రామిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ లోకేష్, భీమరాజు,త్యాగరాజు తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ ఆదేశాలు సకాలంలో పూర్తి చేయాలి : ఎంపీడీవో



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: ప్రభుత్వ ఆదేశాల మేరకు అభివృద్ధి ప్రణాళికలను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని, విధి నిర్వ హణ పట్ల నిబద్ధతతో ప్రవర్తించాలని, దర ఖాస్తుదారుల సమ స్యల పరిష్కారానికి సంయమనం పాటించాలని ఎంపీడీవో జీఎన్ ఎస్ రెడ్డి సచివాలయ సిబ్బందికి సూచించారు. మంగళవారం మండల పరిధి లోని మంగళమడక, రామ స్వామి తండాలలోని గ్రామ సచివాలయా లను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బం దితో మాట్లాడు తూ గ్రామ సచివాలయాల ద్వారా ప్రభుత్వం ప్రజలకు అందించే సేవలు, సంక్షేమ పథకాల పంపిణీ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండా లన్నారు. రానున్న వేసవి దృష్ట్యా తాగు నీటి సమస్య తల ఎత్తకుండా ప్రణాళికలు రూపొందించుకుని అమలు చేయాల న్నారు. రహదారులు మౌలిక వసతుల కల్పనకు, పంచాయ తీల అభివృద్ధికి ప్రణాళికలు రూపొం దించాలన్నారు. ఈవీసీ నేస్తం నమోదు, పట్టాల రిజిస్ట్రేషన్, పక్కా ఇళ్ల అర్హుల జాబితా తయారీ గురించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. కార్యాల యంలో రికార్డులు తనిఖీ చేశారు.

## బోలెరో వాహనం బోల్తా..

### – త్రుటిలో తప్పిన ప్రమాదం



మడకశిర మేజర్ న్యూస్ : టమోటో లోడుతో వెళు తున్న బోలేరో వాహనం అదుపు తప్పి బోల్తాపడిన సంఘటన మంగళ వారం వేకువ జామున చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. అమరాపురం మండలం నుండి టమెట లోడుతో సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత హిందుపురం మార్కెట్టుకు బయలు దేరింది. మార్గ మధ్య మడకశిర మండలం బుళ్ళ సముద్రం వద్ద వెళ్తుతుండగా వేకువ జాము 3 గంటల సమయంలో అదుపు తప్పి బోలేరా వాహనం బోల్తా కొట్టి ప్రధాన రోడ్డు ప్రక్కన పోలంలో పడిపోయింది. మొత్తం మీద ప్రమాదంలో ప్రాణం నష్టం జరుగక పోవడంతో వాహనంలో ప్రయాణిస్తు వారు ఉపిరి పీల్చుకున్నారు. కాగా ఈ ప్రమాదం నిద్ర మత్తులో జరిగిందా, మితిమీరిన వేగంతో వాహనం నడపడంతో ప్రమాదం చోటు చేసుకుందా , వాహనంలో తరలిస్తున్న టమేటో ఎవరివి, ఎంత మంది వెళ్తుతున్నారు తదితర విషయాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి వుంది.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన వేమన్న మృతి చెందా రు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి నాయ కుడు టి. డి. కృష్ణ సుమంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేస్తూ వైసిపి నాయకులు ద్వారా ఐదు వేలు ఆర్థిక సాయం అందిం చారు. భవిష్యత్తులో కూడా కుటుంబానికి అండగా ఉంటానని మృతుడి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో టీడీ కేశ వ రెడ్డి, పి. రామాంజనేయులు ఉన్నారు.

# 416 మంది లబ్ధిదారులకు రూ.3.10 కోట్ల లబ్ధి..

**- జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు**



పుట్టపర్తి మేజర్ న్యూస్: వైఎస్సార్ కళ్యాణమస్తు-వైఎస్సార్ షాదీ తోఫా కింద అక్టోబర్ -డిసెంబర్ 2023 త్రైమాసికంకు సంబంధించి వివాహం చేసుకున్న అర్హులైన 416 మంది లబ్ధిదారులకు రూ.3.10కోట్ల చెక్కును కలెక్టర్ అరుణ్ బాబు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ కేటగిరీ కింద 87 మంది లబ్ధిదారులకు 88 లక్షల రూపాయలు లబ్ధి కలగడం జరిగిందన్నారు. ఎస్టీ కేటగిరీ కింద 33 లబ్ధిదారులకు 33.60లక్షల రూపాయలు జమ చేయడం జరిగింద న్నారు. బీసీ కేటగిరీ కింద 233 మంది లబ్ధిదారుల కు 1,24,25,000వేల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. మైనారిటీ కేటగిరి కింద 46 మంది లబ్ధిదారులకు రూ 46 లక్షలు జమ చేయడం జరిగిందన్నారు.వికలాంగులు కేటగిరి కింద 4 మంది లబ్ధిదారులకు రూ.6 లక్షలు జమ చేయడం జరిగిందన్నారు. బిసి- సి కేటగిరి కింద ఒకరికి 50 వేల రూపాయలు జమ చేయడం జరిగిందని, ఓసి క్యాటగిరి కింద 12 మందు లబ్ధిదారులకు రూ 12 లక్షలు జమ చేయడం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, దివ్యాంగుల కుటుంబాలలోని ఆడపిల్లలకు వైఎస్సార్ కళ్యాణమస్తు కింద, ముస్లిం మైనారిటీ వర్గాల ఆడపిల్లలకు వైఎస్సార్ షాదీ తోఫా కింద ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి అర్హులైన లబ్ధిదారుల ఖాతాలలోకి నేరుగా ఆర్థిక సహాయాన్ని జమ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు రూ.3.10 కోట్ల మెగా చెక్ ను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు.


జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116


# రాష్ట్రంలో అరాచకం తప్ప అభివృద్ధి శూన్యం

**- మీడియాపై దాడి పిరికిపంద చర్య**
**- టీడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట**



కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో అధికార వైసీపీని తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయని టిడిపి నియో జకవర్గ టీడీపీ ఎమ్మె ల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పేర్కొ న్నారు.రాష్ట్ర ముఖ్య మంత్రి ఆదివారం రాప్తాడు లో నిర్వహిం చిన సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ కృష్ణ పై దాడి ని ప్రజాస్వామ్యం పై దాడి అని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని ఆయన నివాసంలో విలేకర్ల సమావేశం లో మాట్లా డుతూ ప్రజాస్వామ్యం లో భాగ స్వామ్యమైన పాత్రికేయులు వృత్తి ధర్మంలో భాగంగా ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలు ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని అందులో భాగంగా ముఖ్యమంత్రి సభకు వెళ్లిన మీడియా వారిని రాజకీయ కోణంలో చూసి దాడి చేయడం పిరికిపంద చర్యని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పదే పదే అభివృద్ధి గురించి పదే పదే చిలకపలుకులు పలు కుతున్నారు. అభివృద్ధి ఎక్కడ జరిగిందో చూపించాలని జగన్ సోదరి షర్మిల ప్రశ్ని స్తున్నారు. రాష్ట్రానికి వెన్నెముక అయిన టీడీపీ హయాంలో 80శాతం పూర్తియైన పోలవరంను పూర్తిగా పక్కన పెట్టేసారని అలాగే అభివృద్ధి పై కదిరి నియోజకవర్గం లో గతంలో తాను స్వయన సవాల్ విసిరానని గుర్తు చేశారు. ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణ రెడ్డి ప్రజల సొమ్ముతో జీతం తీసుకుంటు ప్రజా సమస్యలను ప్రభు త్వం దృష్టికి తీసుకె ళ్లసింది పోయి, కేవలం మద్యపాన నిషేధం, ఉద్యోగుల కు వారంలో సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పిన హామీలు తప్ప అన్ని నేరవేర్చ మని చెప్పడం సిగ్గు చేటు అని దుయ్యాబట్టారు. చంద్రబాబు హయాంలో జరిగిన అభివృద్ధి ప్రస్తుతం వైసీపీ లో చేసిన అభివృద్ధి పై సిద్దామని జగన్ కు చంద్రబాబు విసిరిన సవాల్ ని స్వీక రించకుండా సకల శాఖ ల మంత్రి సజ్జలతో మీడియా సమావే శంలో చెప్పించడం వైసీపీ హయం లో చేసిన అభివృద్ధి శున్యం కనుక చెప్పలేని దౌర్భాగ్య స్థితిలో వారున్నారని ఆరో పించారు. రాబోయే రోజుల్లో ప్రజలు వైసీపీ ని తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఈ కార్యక్రమం లో శంకర్, అహ్మద్ అలీ, నాగప్ప ఉన్నారు.



## 11 దేవాలయాల్లో సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం

మడకశిర మేజర్ న్యూస్ : భీష్మ ఏకాదశి పురస్కరిం చుకొని మడక శిర పట్టణంలోని 11 దేవాలయాల్లో డాక్టర్ శ్రీరంగం శ్రీనివాస్, వాసవి మహిళా మండలి భక్తబృందం చే సామూహిక విష్ణు సహస్రనామ పారాయణాన్ని చేపట్టారు. మంగళవారం వేకువజాము 5:30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగం ట వరకు పట్టణంలోని కోట వెంకటరమణ స్వామి దేవాలయం, ఊరు మారెమ్మ, భోగి రామేశ్వర దేవాలయం, షిరిడి సాయిబాబా దేవాలయం, తేరు వీధి వెంకటరమణ స్వామి, తేరు వీధి ఆంజనేయస్వామి, ముత్యాలమ్మ దేవాలయం, కంసల వీధిలో గల ఆంజనేయ స్వామి దేవాలయం, నరసింహ స్వామి దేవాలయం, కన్యకా పరమేశ్వరి దేవాలయం, గాంధిబజార్ లో వుంటున్నలో దిగువ బజార్ లోని ఆంజనేయ స్వామి దేవాలయాలలో తొలుతగా భగవద్గీత పారాయణం పారాయణం అనంతరం విష్ణు సహస్రనామ పారాయణము భక్తులు ఆలపించారు. ఈ నేపథ్యంలోనే పురవీదుల్లో రహదారిలో భీష్ముడి చిత్రపటాన్ని పల్లకిలో అభష్టించి ఊరేగించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : మార్చి నెలలో నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్యాధికారి ఎస్ వి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జాతీయ పల్స్ పోలియో పై సమావేశం నిర్వహించారు ఇందులో భాగంగా పుట్టపర్తి కదిరి ధర్మవరం డివిజన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే పర్యవేక్షణ అధికారుల కు పల్స్ పోలియో కార్యక్రమం పై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అదేవిధంగా ప్రతి పీ.హెచ్.సి.లో ఎన్ని గృహాలు ఉన్నాయి ,జనాభా ఎంత ఉంది,ఆ జనాభాలో పుట్టిన బిడ్డ నుండి 5.సం.లోపు పిల్లలు ఎంతమంది ఉన్నారు. ఎన్ని టీములు ఎన్ని రూట్లు ,ఎన్ని పి.పి.ఐ.బూతులు ఎన్ని ఉన్నాయి, తదితర విషయాలపై క్షుణ్ణంగా పరిశీలించారు, వీటిలో ఉన్న కొన్ని మార్పులు చేర్పులు సరిచేయడం జరిగింది. జిల్లాలో జనాభా మొత్తం 1752201 ఉండగా ఆజనాభాలో పుట్టిన బిడ్డ నుండి 5. సం.లోపు మొత్తం 190655 పిల్లలు ఉన్నారు ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు వేసి అంగ వైకల్యం నుండి కాపాడి పోలియో రహిత ఆంధ్ర రాష్టంగా తయారు చేయాలని డి.యం.హెచ్.ఓ .పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా " డి.కృష్ణయ్య గారు, డిప్యూటీ డెమో బాబా ఫకృద్దీన్, డీ.పి.హెచ్.ఎన్.ఓ. వీరమ్మ, సీ.హెచ్.ఓ. కే.ఏ. కుమార్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ చంద్ర నాయక్, పుట్టపర్తి, కదిరి, ధర్మవరం డివిజన్ పి.హెచ్.సి పర్యవేక్షణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పాడైపోయిన గుడ్లు, ఆహార పదార్థాలు పిల్లలకు ఇవ్వద్దు

**- జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు ఓ పెద్దన్న**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :తల్లి పిల్లల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఇస్తున్న పోషకాహారం,గుడ్లు పాడై పోతే వాటిని లబ్ధిదారులకు ఇవ్వకుండ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని వాపసు చేయాలని విజిలెన్స్ జిల్లా కమిటీ సభ్యులు ఓ.పెద్దన్న అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు.ఆయన మంగళవారం కూడేరు మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేశారు. అదే విధంగ కూడేరు మండలం బ్రాహ్మణపల్లి అంగన్వాడి కేంద్రాలను పరిశీలించారు, ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ పిల్లల హాజరు శాతం పూర్తిస్థాయిలో ఉండేలాగా చొరవ చూపాలన్నారు.చాలా చోట్ల పిల్లలు తక్కువగా కేంద్రాలకు హాజరవుతున్నారు అని అన్నారు. ఈ విషయంలో అంగన్వాడి కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పౌష్టిక ఆహారాన్ని బాలింతలకు, గర్భవతులకు,0-5 సంవత్సరాల లోపు పిల్లలకు అందజేయడం బాధ్యతగా భవుంచాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం మంచి పౌష్టిక ఆహారం అర్హులకు అందచేయాలని, దుర్వినియోగం చేయరాదని కోరారు. విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించి తల్లుల సహకారంతో అర్హులైన పిల్లలను తప్పనిసరిగ సెంటర్ కు వచ్చే విధంగ చొరవ చూపాలని తెలియజేశారు, విధినిర్వహణలో క్రమశిక్షణ ఉండాలని తెలిపారు.నిర్దేశించిన వేళల్లో తప్పనిసరిగ అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు విధుల్లో ఉండాలని తెలిపారు. పిల్లలకు బాలింతలకు ఇస్తున్న బాలామృతం ,గుడ్లు, ఆహారం పాలు కిట్లను ఆయన పరిశీలించారు.

## మహిళలపై కట్టెలతో దాడి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని కమల నగర్ డీసీఎంఎస్ సమీపంలో ఇద్దరు మహిళలపై కట్టెలతో దాడి చేసిన సంఘటన మంగళవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఈ ఘటనలో తల్లి కూతుర్లు లక్ష్మీదేవి మాలతీయులపై అదే కాలానికి చెందిన రాజీ ఉమా రాజు పుల్లన్న లు దాడి చేసి గాయపరిచారు. ఇటీవల నూతనంగా రోడ్డును నిర్మించగా కాలువలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో నీరు పారుతున్నాయని ఒక్కసారిగా దాడికి పాల్పడినట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. గాయపడిన వారిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి తరలించారు.ఈ సంఘటనకు పోలీసు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.





# టీడీపీలో చేరికలు

**-ఓర్వలేక వైసీపీ మూకల దుశ్చర్యలు**

**-పథకాలు కట్ చేస్తామంటూ బెదిరింపులు**

**-ఫ్లెక్సీలు కోసివేసి పైశాచిక ఆనందం**



**ధర్మవరం మేజర్ న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గంలో రోజురోజుకు టీడీపీలోకి చేరికల సంఖ్య పెరుగుతూ వస్తోంది. టీడీపీలోకి చేరికలను సహించలేని వైసీపీ చెం దిన కొందరు రౌడీమూకలు బెదిరింపులు, దౌర్జన్యాలకు దిగే పరిస్థితి నెలకొం టోంది. మా పార్టీ ఇంకా అధికారంలో ఉంది టీడీపీలోకి ఎలా చేరుతారో చూస్తాం.. వచ్చే నెలలో మీకొస్తున్న పథకాలు రాకుండా చేస్తామంటూ బెదిరింపుల దోరణికి దిగుతున్నారు. వారి బెదిరింపులకు లొంగకుండా ఏకంగా ఫ్లెక్సీలు కట్టి టీడీపీలోకి మరీ చేరుతుండటంతో సహనం కోల్పోతున్న వైసీపీ శ్రేణులు అత్తమీద కోపం దుత్తమీద చూపించినట్టుగా ఫ్లెక్సీలపై తమప్రతాపాన్ని చూపిస్తున్నారు. చేరికలకు సం బంధించి ఫ్లెక్సీలు కట్టిన వారి ముఖాలను కనబడకుండా కత్తిరించి తమ పైశాచిక ఆనందానికి తెరలేపుతున్నారు. తాజాగా రెండు రోజుల క్రితం మాజీ మున్సిపల్ చైర్మన్ బీరే గోపాల క్రిష్ట చేనేత ప్రముఖులు పల్లెం క్రిష్ణతో పాటు వంద కుటుంబాలు పరిటాల శ్రీరామ్ సమక్షంలో టీడీపీలోకి చేరారు. అయితే పట్టణంలోని 38వ వార్డు నుంచి ఇందులో చేరినవారు ఉన్నారు.దీం తో ఆ వార్డుకు చెందిన వైసీపీ ప్రముఖులు జీర్ణించుకోలేక పార్టీలోకి చేరిన వారి ఇళ్ల వద్దకు వెళ్లి బెదిరింపులకు గురిచేసినట్టు టీడీపీ వర్గాల ద్వారా తెలుస్తోంది.అం తటితో ఆగని అదికార పార్టీ మూకలు చేరిన వారు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలలో మ ఖాలను కనిపించకుండా కోసేశారు. దీంతో వైసీపీ తీరుపై విపక్షాలతో పాటు పట్టణ ప్రజలు కూడా అసహ్యాహించుకునేపరిస్థితి అక్కడ నెలకొంది.భవిష్యత్తులో ఇదే పద్దతిలో కాలం తిరగబడితే ఎలా ఉంటుందో ఒక సారి వైసీపీ మూకలు ఆలోచించు కోవాలని పలువురు పేర్కొంటున్నారు.

## వైసీపీ పతనం కావడం ఖాయం

**ధర్మవరం మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఆరాచక, విధ్వంస పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వం పతనం ఖాయమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కమతం కాటమయ్య, పట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్ లు పేర్కొన్నారు. టీడీపీ పట్టణ ప్రచార కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం 10వ వార్డులో బాబుష్యూరిఈ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతింటికి వెళ్లి మినిమ్యానిపేస్టో పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికలలోఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో మార్పు తీసుకువచ్చిన మహెూన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు.కావున వచ్చే ఎన్నికలలో టీడీపీకి ఓటు వేసి చంద్రబాబును మ ఖ్యమంత్రిగా, పరిటాలశ్రీరామ్ ను ఎమ్మెల్యేగా చేసుకుందామని, అందుకు ప్రజలు ఆదరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బీరేగో పాలక్రిష్ణ, టీడీపీ నాయకులు భీమనేని ప్రసాద నాయుడు, శీలామూర్తి, తలారిచం ద్రమోహన్ బాబు, చింత



పులుసుపెద్దన్న, అంబటిసనత్, రాళ్లపల్లిషరీప్. బొట్టు కృష్ణ అత్తర్ రహీంబాషా, మాదన సుబ్బయ్య,జిలకరశీన, గోసల శ్రీరాములు, మాధవరెడ్డి, మారుతీస్వామి, పోసిన శ్రీనివాసులు, గంగారపురవి, అంకేదుర్గేశ్, నాగేంద్ర,బీరేశీన, వీర, వాసుదేవ, షెకావలి, ఫారూక్, ఉస్మాన్ యుగందర్, తెలుగుమహిళలు మాదనమహేశ్వరి, స్వర్ణకుమారి, శారద,నాగరత్న, చౌడమ్మ,అఖిలమ్మ,బాను, మీనాక్షమ్మ, మున్ని,యశోద, వెంకటలక్ష్మీలు పాల్గొన్నారు.

## వైభవంగా తిక్క నారాయణస్వామి ఆరాధన వేడుకలు ముగింపు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీలక్ష్మి నరసింహస్వామి గుడి దగ్గర సాయి నగర్ సిద్దయ్యగుట్టలోగల శ్రీ అవధూత తిక్క నారాయణస్వామి 52వ ఆరాధన మహెూత్సవ వేడుకలు ఈనెల 19వ తేదీ నుండి 20వ తేదీ వరకు అత్యంత వైభవంగా భక్తాదులు, కమిటీ, దాతలు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా రెండవ రోజు ఉదయం గీత పారాయణం ను కర్నాటకం అరుంధతి రామకృష్ణ బృందం చే నిర్వహించారు. తదుపరి రక్తదాన శిబిరాన్ని కూడా నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి వన్ టౌన్ సీఐ. సుబ్రహ్మణ్యం పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం సిఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఇటువంటి రక్తదాన శిబిరాలు నిర్వహించడం వలన ఎంతోమందికి ప్రాణాలను నిలబెట్టడం జరుగుతుందని,తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు నాగరాజు, చలపతి, సత్యమూర్తి, సంజీవులు మాట్లాడుతూ ఈ శిబిరంలో 25 మంది రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం సాయంత్రం గురువుల వారి ఊరేగింపు కార్యక్రమాన్ని పట్టణ పురవీధులలో నిర్వహించారు. ఈ ఊరేగింపులో చెక్కభజన కార్యక్రమం అందరినీ విశేషంగా ఆకట్టుకుంది.

## పెద్ద శేష వాహనం, గరుడ వాహనాలలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి

**- ఆలయ అభివృద్ధి కమిటీ**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 19వ తేదీ నుండి 24వ తేదీ వరకు సప్త దశ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆలయ అభివృద్ధి కమిటీ, శ్రీ గణపతి సచ్చిదానంద దత్తత జ్ఞానబోధ సభా ట్రస్ట్, అర్చకుల, భక్తాదులు, దాతలు నడుమ అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు భగవత్ ప్రార్థన, విశ్వకేశన ఆరాధన, రక్షాబంధనము, యాగశాల ప్రవేశము, దీపారాధన, అగ్ని ప్రతిష్ట తదితర కార్యక్రమాలతో ప్రారంభమయ్యాయి. తదుపరి రెండవ రోజు స్వామివారికి ప్రత్యేక పూజలతో పాటు పుణ్యాహవాచనం, ద్వారా తోరణ ధ్వజ కుంభ పూజ, ఆరాధన, మూలమంత్ర, అష్ట బలిహరణ హెూమాలు అర్చకులు సుదర్శన ఆచార్యులు, అనిల్ కుమార్ ఆచార్యులు, వారి శిష్య బృందం వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ నిర్వహించారు. ఉదయం పెద్దశేష వాహనం, రాత్రి గరుడ వాహనంతో స్వామి వారిని పట్టణ పురవీధులలో ఊరేగించారు. పెద్ద శేష వాహన ఉభయ దాతలు లక్ష్మీదేవి, సీతారామయ్య-సీతారామయ్య జూనియర్ కళాశాల అధినేత, గరుడ వాహన దాతగా బయనగారి సుకుమారి బయనగారి నాగరాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కమిటీ సభ్యులు మెడికల్ కుల్లాయప్ప దత్త శివ బిల్లే నాగప్ప సాగా సురేష్ శంకర సంజీవులు రంగా శీనా బుద్దికి రామాంజనేయులు, బాల, నాగేంద్ర, స్వామివారి వాలంటీర్స్, అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.



## ఫోటోగ్రాఫర్‌పై దాడిని ఖండిస్తున్నాం

**- హిందూపురం పార్లమెంటరీ బిసి సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య**



**రామగిరి మేజర్ న్యూస్ :** ఇటీవల సిద్ధం కార్యక్రమంలోఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై జరిగిన దాడిని తీవ్రంగ ఖండిస్తున్నామని హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూఇది సిద్ధం సభ కాదు మద్యం సభ? చంద్రబాబు నాయుడు విమర్శలు చేయడానికి మాత్రమే పెట్టినట్లు ఉంది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాప్తాడు మండల కేంద్రంలో నిర్వహించిన సిద్ధం సభలో సాక్షాత్తు ముఖ్యమంత్రి గారి సమక్షంలోనే వైసీపీ రౌడీలు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణ పై తీవ్రంగా దాడి చేసినందున ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఈ దాడికి పాల్పడిన వారిని చట్టం ప్రకార శిక్షించాలని మండల నాయకులు ఈ పత్రిక సమావేశం ద్వారా తెలియజేసి ఈ దాడిని తీవ్రంగా ఖండించారు..ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతీ, మల్లెల ఆంజనేయులు, కమతం కాటమయ్య, నాగేంద్ర, తిరుపాల్,అశోక్, కుళ్లాయప్ప,పాలవాయి ఈశ్వరయ్య, శ్రీరాములు, సూరప్ప,తదితరులు పాల్గొన్నారు..

## ప్రజాపోరును విజయవంతం చేయండి



**ధర్మవరం మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపడు తున్న ప్రజాపోరు కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని బిజెపి ధర్మవరం అసెంబ్లీ కన్వీనర్ గోపాల్ రెడ్డి,ప్రజాపోరు కన్వీనర్ జింకా చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.. మంగళవారం ధర్మవరంలో బిజెపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఎండకట్టడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 21 నుండి 29 వ తేదీ వరకు రాష్ట్రము లోని ప్రతి గ్రామం లో ఈ కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పేర్లు మార్చుకొని గొప్పలు చెప్పుకుంటోంది అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ గా వైసీపీ ప్రభుత్వం మార్చింది అని అన్నారు.ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి జరగాలంటే బీజేపి ని ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో అసెంబ్లీ కో కన్వీనర్ చట్టా. నారాయణ స్వామి,తాడిమర్రి మండల అధ్యక్షులు పోతలయ్య,భక్తవత్సల, సాకే. నరసింహులు, గూడూరు నారాయణ స్వామి, జల్లాకార్తీక్, మహీంద్రా, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాలకి సమన్యాయం చేయడమే లక్ష్యం

**- బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుబ్బారావు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల వారికి సమ న్యాయం చేయడమే ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం యొక్క ముఖ్య లక్ష్యం అని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు ఉచిత న్యాయ సలహా సేవలు కోర్టు ద్వారా పొందవచ్చునని, అన్ని విధాలుగా అందరితో సమానంగా ఇది ఉపయోగపడుతుందని తెలిపారు.

## పాలిసెట్‌కు దరఖాస్తు చేసుకోండి

**- ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ జేవి సురేష్ బాబు**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర సాంకేతిక శాఖ శిక్షణ మండలి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ అండ్ ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాల కొరకు నిర్వహించే పాలిసెట్ పరీక్షలకు దరఖాస్తులు చేసుకోవాలని, ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ జేవి సురేష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ పాలిటెక్నిక్ కు దరఖాస్తు చేసుకునే వారు పదవ తరగతి ఉత్తీర్ణత అయి ఉండాలని లేదా మార్చి 2024 లో పదవ తరగతి పరీక్షలు రాయచున్న విద్యార్థులు అర్హులు అని తెలిపారు. దరఖాస్తు రుసుము 400 రూపాయలు ఉంటుందని, ఎస్సీ లేదా ఎస్టీ వారు అయితే నూరు రూపాయలు మాత్రమే చెల్లించి ఏదైనా ఆన్లైన్ సెంటర్లు లేదా హెల్ప్ లైన్ సెంటర్ లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పాలిసెట్ పరీక్షలు ఏప్రిల్ 27వ తేదీన ఉంటుందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**అనంతపురం కార్పొరేషన్ , మేజర్ న్యూస్ :** మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జనవరి 3 నుండి 10 వరకూ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నిర్వహించిన సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలుచేయాలని అనంతపురము నగరపాలక సంస్థ కమీషనర్ మేఘ స్వరూప్ కు ఏఐటియూసి నాయకులు వినతిపత్రం అందజేశారు. మంగళవారం వారు ఏఎంసి కార్యాలయంలో కమిషన ర్ ను కలిసిమున్సిపల్ కార్మికుల సమస్యలు తెలియజేశారు. ఈ సం దర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ సమ్మె కాలంలో రాష్ట్ర ప్రభుత్వం తో పలుదఫాలుగా చర్చలు జరిపి సమస్యలు పరిష్కరిస్తామని రాష్ట్ర ప్రభుత్వంతో హామీ తీసుకొని సమ్మె విరమింపచేసి కార్మిక సంఘాలతో జరిపిన చర్చలకు సంబంధించిన మినిట్స్ ఇవ్వడం జరిగిందన్నారు. తరువాత కొన్ని హామీలు నిరవేరుస్తూ జి .ఓ లు విడుదల చేసినప్పటికీ ప్రధానమైన పారశుద్ధ్య కార్మికుల వేతనాలు 21 వేలు చేస్తామన్నారని, ఇంజనీరింగ్ కార్మికులకు సంబంధించిన క్యాటగిరీల వారిగా విభజన చేసి వేతనాలు పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం అధికారులతో ఒక కమిటీ వేశారని ,ఈ కమిటీ నివేదిక వెంటనే ఇచ్చి ఇంజ నీరింగ్ కార్మికుల వేతనాలు పెంచాలన్నారు. మున్సిపల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న స్వీపర్స్ వాచ్మేన్ ల వేతనాలు పెంచుతామని హామీ అమలు కాలేదన్నారు. ప్రభుత్వం వెంటనే జీఓ విడుదల చేసి వేత నాలు పెంచాలన్నారు.



అదేవిధంగా రిటైర్మెంట్ అయిన కార్మికులకు రిటైర్మెంట్ బెన్ఫిట్ 75 వేలు హామీని నిలబెట్టు కోవాలన్నారు. మిగిలిన హామీలపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జీవో ల రూపంలో అమలుచేసేలా ప్రభుత్వం దృష్టికి అధికారులు తీసుకు పోవాలని సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో ఏఐటి యూసి మలిదశ ఉద్యమానికి సిద్ధమవుతామ న్నారు, ఈ కార్యక్రమంలో ఏఐటియూసి ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శులు నాగరా జు, వేణుగోపాల్, సమితి సభ్యులు శివకృష్ణ, ఎర్రప్ప, ప్రసాద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టరేట్ ఎదుట ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు అనంతపురము జిల్లా జెఏసి చైర్మన్ బి.చంద్రశేఖర రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా బయలుదేరి మంగళవారం అనంతపురము జిల్లా కలెక్టరేట్ దగ్గర ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యలపై పెద్దఎత్తున ధర్నా కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏపి ఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మాధవ ,జెఏసి జిల్లా కన్వీనర్ డి.చంద్రమోహన్ ,ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నరసింహులు, యూటీ ఎఫ్ జిల్లా కార్యదర్శి లింగమయ్య, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరరావు, ఎన్జీవో వుమన్ వింగ్ చైర్మన్ జమీలా బేగం, పెన్షనర్ల సంఘం అధ్యక్షులు పెద్దన్న గౌడ్, ఫ్యాప్టో చైర్మన్ సిరాజుద్దీన్ ,ది కమర్షి యల్ టాక్స్ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు భవనారి వెంకటేష్ బాబు, ట్రెజరీ ఎంప్లాయిస్ అధ్యక్షులు ఫరూక్ అహ్మద్ , ఆర్టీసీ ఎంప్లాయిస్ అధ్యక్షులు సూరి బాబు ,అగ్రికల్చర్ ఎంప్లాయిస్




అధ్యక్షులు రవికుమార్ , ఏపి ల్యాబ్ టెక్నిషన్స్ అధ్యక్షులు పి.శ్రీధర్ బాబు , ఎస్టీయూ రాష్ట్ర అదనపు కార్యదర్శి సుర్యుడు , జిల్లా నాయ కులు, రమణా రెడ్డి ,ఇరిగేషన్ ఎంప్లాయిస్ నాయకులు శ్రీనివాసులు , సిటీ ఎన్జీవో అధ్యక్షులు మనోహర్ రెడ్డి , జిల్లాలోని అన్ని తాలూకాల ఎన్జీవో నాయకులు , వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జగన్ మాటలు నమ్మే స్థితిలో ప్రజలులేరు

## – జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మోసపు మాటలు రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత అన్నారు. మంగళవారం ఆమె మహిళలతో మాటామంతి కార్యక్రమం లో భాగంగా 32వ రోజు అనంతపురం అర్బన్ నియోజక వర్గంలోని స్థానిక 5వ డివిజన్ శ్రీనివాస నగర్ లో పర్యటించి స్థానిక మహిళలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొని జనసేన టీడీపీలకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ రెడ్డి మోసపు అపద్దపు మాటలు నమ్మే పరిస్తితిలో ప్రజలు లేరని ఇది 2019 కాలం కాదని ప్రజలందరూ గ్రహించి జగన్ కు బుద్ది చెప్పి జనసేన టీడీపీ పార్టీలకు ఓటు వేయడానికి సంసిద్ధులై ఉన్నారని. జనసేన టీడీపీ పార్టీల ఉమ్మడి మేనిఫెస్టో ఆంధ్ర రాష్ట్రాన్ని సంక్షేమం అభివృద్ధి వైపు నడిపే విధంగా ఉందని ఈ విషయాలన్నీ ప్రజలకు



వివరంగా వివరిస్తున్నామని ప్రజలంతా సానుకూలంగా స్పందిస్తారని అన్నారు. వచ్చేది, సుపరిపాలన అందించేది ఉమ్మడి ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో గ్రాఫర్‌పై దాడికి పాల్పడిన వారిపై చర్యలు చేపట్టాలి..

తనకల్లు,మేజర్ న్యూస్ : రాప్తాడు లో జరిగిన ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ కృష్ణ పై జరిగిన దాడిని నిరసిస్తూ మండలంలోని వివిధ పత్రికల విలేకరుల తోపాటు అఖిలపక్ష నాయకులు మద్దతు తో మంగళవారం రాస్తారోకో కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయ కులు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడే జర్నలిస్టులపై దాడులు అమానుషమని దాడి చేసిన వారిని గుర్తించి ఖచ్చితంగా శిక్ష పడే వరకు పోరాటాన్ని సాగిస్తామన్నారు. సంఘటన జరిగి 24 గంటలు దాటిన దాడి చేసిన వారిని గుర్తించకపోవడం పోలీ సుల చేతకానితనం అన్నారు. ఈ కార్య క్రమంలో ఆంధ్రజ్యోతి విలేఖరి శ్రీనివాస్ రెడ్డి, మండల పాత్రికేయు లతో పాటు టిడిపి మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి జనసేన నాయకులు అమర కార్తికేయ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ తోపు పారేశు ,సిపిఐ మండల కన్వీనర్ రెడ్డప్ప, సిపిఎం మండల కన్వీనర్ శివన్న వివి రమణ, వేమన్న, ప్రసాద్ , టిడిపి నాయకులు బీగం శంకర్ నాయుడు, రాజారెడ్డి, మహిళా నాయ కురాలు తోట సరోజమ్మ, సోంపాలెం నాగభూషణ , నాగేంద్ర ప్రసాద్ పీజీ మల్లికార్జున, అరటికా యలు రవి, రమణయ్య , హరినాథ్ రెడ్డి, మహబూబ్ బాషా, జియావుల్లా, రెడ్డిఖాన్, దామోదర, తోట కిషోర్, చిన్నప్ప, చంద్రప్ప, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# సిపిఐలో 30 కుటుంబాలు చేరిక

రాయదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : రాయదుర్గం పట్టణంలో ముత్రాస్ కాలనీ 15 వార్డు లో ఉన్న ప్రజలు సిపిఐ ఉద్యమాలకు ఆకర్షితులై ఇక్కడ స్థానిక ప్రజలు 30 కుటుం బాలు మంగళవారం ఆ పార్టీలోకి చేరారు. సిపిఐ అనంతపురం జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున మాట్లాడుతూ రాయదుర్గం పట్టణం లో ముత్రాస్ కాలనీ 15 వార్డులో



సిపిఐ పట్టణ కార్యదర్శి కోట్రెష్, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ పట్టణ కార్యదర్శి పార్వతమ్మ చొరవతో 30 కుటుంబాలు చెరడం జరిగిందన్నారు. పేద ప్రజల పట్ల రైతు సమస్యల పట్ల కార్మిక సమస్యల పట్ల సమాజంలో జరుగుతున్నటువంటి అన్యాయాలపై ఉక్కు పాదం మోపుతూ పెత్తందారి వ్యవస్థను పారద్రోలడానికి కంకణం కట్టుకుని పనిచేస్తున్న ఏకై పార్టీ సిపిఐ అన్నారు. సిపిఐ లోకి చేరిన 30 కుటుంబాలు ఆంజనేయులు లోకేష్ గోవిందు వన్నూరు స్వామి ఎస్. రాజు, మల్లెషి , లక్ష్మి, కవిత, స్వాతి మంజుల సంజమ్మ నాగేంద్ర అక్షిత కుమార్ కామాక్షి ,నాగమ్మ ,గంగోత్రి ,వనిత ధనలక్ష్మి ,శారద ఆంజనేయులు, గంగాధర, ఈశ్వర నాగలక్ష్మి, లక్ష్మి తిప్పేరుద్ర తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాయదుర్గం తాలూకా సిపిఐ సహాయ కార్యదర్శి గురుస్వామి, ఏపీ రైతు సంఘం తాలూకు అధ్యక్ష కార్యదర్శులు నర్సింలు, తిప్పేస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం తాలూకా అధ్యక్షులు నాగరాజు, రాయదుర్గం మండల కార్యదర్శి దుర్గన్న ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల హక్కులను కాలరాసిన జగన్మోహన్‌రెడ్డిని ఓడించడమే ధ్యేయం

శింగనమల, మేజర్ న్యూస్ : సర్పంచుల హక్కులను కాల రాసిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఓడించడమే ధ్యేయంగా పని చేద్దామని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వహక కార్యదర్శి దేగల క్రిష్ణమూర్తి జాతీయ పంచాయతీ రాజ్ ఛాంబర్ కార్యవర్గం తీర్మా నం చేశారు.సర్పంచుల హక్కుల ను కాల రాసిన సీఎం జగన్మో హన్ రెడ్డిని ఓడించడమే ధ్యేయం గా రానున్న శాసనసభ లోక్ సభ ఎన్నికలలో పనిచేద్దామని మంగళ



వారం విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో జరిగిన జాతీయ పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యవర్గం తీర్మానించింది జాతీయ పంచాయతీరాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షులు వైవిపి రాజేంద్రప్రసాద్ ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి ,అనంతపురం ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్ ,అనంతపురం పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు వేలూరు రంగయ్య ,రాష్ట్ర సర్పంచుల సంఘం మరియు పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యవర్గం తీర్మానం చేశారు.కార్యవర్గ సమావేశంలో ఈనెల 24వ తేదీన ప్రతి జిల్లాలోని కలెక్టరేట్ ఎదురుగా నిరాహార దీక్ష చేయాలని తీర్మానం చేశారు.

# ఫోటోగ్రాఫర్‌పై దాడి అమానుషం

రాయదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : వృత్తిలో భాగంగా అనంతపురం జిల్లాలో గత ఆదివారం జరిగిన సీఎం జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభకు వార్త సేకరణకు వెళ్లిన ఏబీఎన్ విలేకరి కృష్ణ పై దాడి అమానుషమని, ఇది అమానవీయ కోణమని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆ సేవాసమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప తెలిపారు. మంగళవారం రాయదుర్గం పట్టణంలోని ఆయన స్వగృహంలో ఆ సేవా సమితి కార్యదర్శి ఎన్.టి సిద్ధప్ప, ఉపాధ్యక్షులు మలకన్న, ఇతర సభ్యులతో కలిసి మాట్లాడుతూ జీవనోపాధి కోసం వృత్తిలో కొనసాగుతున్న విలేకరులపై దాడిని కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ బాధితులకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై జిల్లా పోలీసు ఉన్నతాధికారులు తక్షణం స్పందించి బాధిత విలేకరులకు న్యాయం చేయాలని వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు, సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు అజయ్ టైలర్ రఘు, గిడ్డ తిప్పేస్వామి, నిక్కర్ హనుమంతు, మిత్రులు న్యాయవాదులు సూర్య జాన్సన్, రఘు నాయక్, చిరు వ్యాపారి గాజుల భీమరాజులు పాల్గొన్నారు.

# డీఈవోను కలిసిన ఎస్టియు నాయకులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన బి. వరలక్ష్మిని మంగళవారం జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయంలో జిల్లా ఎస్టియు నాయకత్వం పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయుల సమస్యలపై డిఇఓతో చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణా రెడ్డి, రామాంజనేయులు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సూర్యుడు, రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ సిపిఎస్ కన్వీనర్ రవి, ఎస్ టి యు జిల్లా నాయ కులు శ్రీనివాసులు, ఓబులేసు, ఆదినారాయణ, మల్లికార్జున, రమేష్, రామకృష్ణ, చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల సంక్షేమం కోసమే..

## బాబు షూరిటీ... భవిష్యత్తు గ్యారంటీ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: అభివృద్ధిలో అన్ని రంగాలలో వెనుకబడ్డ రాష్ట్ర పురోభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, అన్ని వర్గాల సంక్షేమం కోసం సూపర్ సిక్స్ పథకాలను రూపొం దించడం జరిగిందని, మంగళవారం మండల పరిధిలోని మర్తాడు, దామానుపల్లి పంచా యతీ పరిధిలో నిర్వహించిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్ర మంలో తెలుగుదేశం నాయకులు ప్రజలకు వివరించారు. వైకాపా ప్రభుత్వం సంక్షేమం పేరిట అభివృద్ధికి తిలో దకాలు ఇవ్వడంతో పట్టణాలు గ్రామాలలో కనీస మౌలిక వసతు లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారన్నారు. నిత్యావ సర ధరలు నింగికి అంటాయి అన్నారు. ఉపాధి లభించక వ్యవ సాయ కూలీలు, ప్రభు త్వ ఉద్యోగాలు భర్తీ చేయక నిరుద్యోగులు, స్థానికంగా ఉపాధి లభించకపోవడంతో కూలీలు వలస బాట పడుతున్నారన్నారు. గత ఐదు సంవత్స రాల వైకాపాలలో తీవ్రంగా నష్టపోయిన అన్ని వర్గాల వారికి ఉపశమనం కలిగిం చేలా సూపర్ సిక్స్ పథకాలను చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలకు సంక్షేమ పార దర్శక పాలన తెలుగు దేశం తోనే సాధ్యమ న్నారు. సంక్షేమ అభివృద్ధి కోరుకునే అందరూ రానున్న ఎన్నికలలో తెలుగు దేశం పార్టీకి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ప్రభాకర్, ఆనంద్, మహబూబ్ పీరా, చికెన్ తిరుపాల్, సూర్య శేఖర రాజు, నందా, తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ఎడిఫై స్కూల్‌పైన చర్యలు తీసుకోవాలి




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనుమతులు లేకుండా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న ఎడిఫై వరల్డ్ స్కూల్ పైన చర్యలు తీసుకోవాలని మంగళవారం నగరంలో ఏర్పాటుచేసిన ఎడిఫై వరల్డ్ స్కూల్ ఫ్లెక్సీలను తొలగించాలని ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య, కుల్లాయి స్వామి ,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్ మాట్లాడుతూ అనంతపురం నగరంలో నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకపోయినా ఎడిఫై ఓల్డ్ స్కూల్ పేరుతో ముందస్తుగా అడ్మిషన్లు నిర్వహిస్తూ నగరంలో పెద్దపెద్ద హోల్డింగ్ లో ప్రచార ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని మండిపడ్డారు. నగరంలో ఏర్పాటుచేసిన ప్రచార ఫ్లెక్సీలను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. అసలు ఎడిఫై వరల్డ్ స్కూల్ కే అనుమతి రాకపోయినప్పటికీ ఇప్పటికే సీబీఎస్సీ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు తుంగలో తొక్కుతూ కరువు జిల్లా అయిన అనంతపురం జిల్లా విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి ఇది ఇంటర్నేషనల్ స్కూల్ అనేక పేర్లతో లక్షల రూపంలో ఫీజులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లా విద్యాశాఖ అధికారులు వారం రోజుల క్రితమే వినతి పత్రం అందజేస ఇప్పటివరకు నగరంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించలేదని తెలిపారు. నగరంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించి రాంనగర్లో ఒక బ్రాంచ్ ఏర్పాటుచేసుకొని ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న బ్రాంచ్ ను మూసివేసి, తక్షణమే నగరంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు కూడా తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం సాయంత్రం డిఇఓ వరలక్ష్మి డిప్యూటీ డిఈ వో శ్రీనివాసరావును ఎడిఫై స్కూల్ కు మూయించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, నగర అధ్యక్ష కార్యదర్శులు మంజునాథ్ ఉమామహేష్, నాయకులు హరికృష్ణ, నారాయణస్వామి పవన్ వంశి ,ఆనంద్, ప్రసన్న, సునీల్, ఎస్ఎఫ్ఐ నాయకులు సిద్దు, భీమేష్ ,సోము ,వీరు, మతేష్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయంగా ప్రజలకు సేవ చేయాలని ఉంది..

## – ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన స్వామి పరిపూర్ణానంద – భీష్మ ఏకాదశి సందర్భంగా చౌడేశ్వరి దేవాలయం ప్రత్యేక పూజలు





బుక్కపట్నం మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం వెనుకబడిన ప్రాంతమని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న మంచి సంకల్పంతో ఇక్కడ పోటీ చేయదలచుకున్నానని బిజెపి అధిష్టానం నాకు ఇక్కడ టికెట్ కేటాయిస్తుందని నూటికి వెయ్యి శాతం నమ్ముతున్నానని స్వామి పరిపూర్ణానంద పేర్కొన్నారు. భీష్మ ఏకాదశి పురస్కరించుకొని బుక్కపట్నంలో ప్రవచనాలు చెప్పేందుకు వచ్చిన స్వామి పరిపూర్ణానంద మీడియాతో మాట్లాడుతూ హిందుస్థాన్ లో ఉన్న అందరూ హిందుస్థానీయులే అన్నారు. వెనుకబడిన ప్రాంతమైన హిందూపురానికి ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకురావాలన్నదే నా కోరిక అని ఈ ప్రాంతం అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ఇక్కడ కు వస్తే ప్రజలు ఆదరిస్తారన్న నమ్మకం నాకుందన్నారు. అతి త్వరలో హిందూపురం ప్రాంతంలో మెగా జాబ్ మేళా నిర్వహించి నిరుద్యోగుల కు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలియజేశారు. ప్రవచనాలు చెప్పి ఎంతో మందిని సన్మార్గం వైపు నడిపించాలని అదేవిధంగా ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశంతో రాజకీయంగా అడుగు వేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. హిందూపురం ప్రాంతం నుంచి గెలుపొందితే దేశవ్యాప్తంగా ఎంతో మంది పారిశ్రామికవేత్తలను ఒప్పించి ఈ ప్రాంతం అభివృద్ధికి కృషి చేసేందుకు అవకాశం లభిస్తుం దన్నారు. అనంతరం భీష్మ ఏకాదశి ఉద్దేశించి భక్తాదులు ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ రకాల దైవ సూక్తులు ప్రవచనాల ద్వారా భక్తాదులను అలరించారు ఈ కార్యక్రమంలో చౌడేశ్వరి భక్తాదులు , గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 28న ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద యంగ్ ఇండియా ర్యాలీని విజయవంతం చేయండి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 28న జరిగే చలో ఢిల్లీ యంగ్ ఇండియా ర్యాలీని జయప్రదం చేయాలని గోడపత్రికలను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి అబ్దుల్ ఆలం, ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఓబులేస్ మాట్లాడుతూ విద్యార్థి వ్యతిరేక సి యు ఈ టి, ఎఫ్ వై యు పి సామాజిక న్యాయం, మైనారిటీలపై దాడి చేయడం శాస్త్రీయ స్వభావాన్ని దెబ్బతీయడం వంటి వాటికి ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు ప్రతిభా భారతి, సుమ, షామీర్, నరసింహ, వలి రఫీ తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకుల సంక్షేమానికి కృషి చేస్తా...

## – జిల్లా అధ్యక్షుడు కనుమ ప్రభాకర్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్:సామాజిక రాజకీయ ఆర్థిక రంగాలలో వెనుకబడి జీవనం సాగిస్తున్న వాల్మీకి బోయల సంక్షేమానికి అభివృద్ధికి ఐక్యతకు, తనకప్పగించిన బాధ్యత నిర్వహణ కోసం పెద్దల సహకా రంతో కృషి చేస్తానని సత్యసాయి జిల్లా ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం అధ్య క్షులుగా ఎంపికైన కనుమ ప్రభాకర్ తెలిపారు. దశాబ్దా లుగా దుర్భర జీవనం సాగిస్తూ వెనకబడ్డ బోయ వాల్మీకుల సమస్యల పరిష్కా రానికి, వారి అభివృ ద్ధికి, హక్కుల సాధన కోసం జాతి ఐక్యత కోసం సేవలందిస్తానని న్నారు. బోయలలోని నిరుపేదలను గుర్తించి వారి పురోభివృద్ధికి పాటుపడతానన్నారు, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్ప గించిన సంఘ పెద్దలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కర్ణాటక మద్యం పట్టివేత..

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పెద్దపల్లి సమీపమున కర్ణాటక అక్రమ మద్యం తరలిస్తున్నారని సమా చారంతో భీమ్లా నాయక్ తండాకు చెందిన రామాంజులు నాయక్ అక్రమ మద్యం తరలిస్తుండగా అరెస్ట్ చేసినట్లు ఎస్ ఐ ధరణి బాబు తెలిపారు. అతని వద్ద నుండి 125 కర్ణాటక మద్యం ప్యాకెట్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమైండ్ తరలిస్తు న్నట్లు ఎస్సై తెలిపారు.

# టు వీలర్ మెకానిజంలో నైపుణ్య శిక్షణ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఏ ఎఫ్ ఎ కాలేజి సెంటర్ ఆధ్వర్యంలో యువతకు టూవీలర్ మెకానిజంలో శిక్షణ అందిస్తున్నట్లు ఎకాలజీ డైరెక్టర్ వైవి మల్లారెడ్డి తెలిపారు. వారికి టూవీలర్ మెకానిజం తో పాటు కస్టమర్లతో వ్యవహరించడం ఇంగ్లీష్ నైపుణ్యం కమ్యూనికేషన్ స్కిల్స్ వ్యక్తిత్వ వికాసం నందు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. వారికి 45 రోజులపాటు శిక్షణ అందిస్తామని తెలిపారు. అభ్యర్థులు 18 నుంచి 35 ఏళ్ల లోపు ఉండాలి అన్నారు. ఐదవ తరగతి పాస్/ఫెయిల్, పదవ తరగతి ఇంటర్మీడియట్ ఐటిఐ పాస్/ఫెయిల్ అయినవారు అర్హులన్నారు. శిక్షణ సమయంలో వారికి ఉచితంగా మధ్యాహ్న భోజనాన్ని అందించడం జరుగుతుందన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఉచితంగా టూల్ కిట్ తో పాటు సర్టిఫికెట్ను అందిస్తామని తెలిపారు. వారికి ఆర్డిటి స్టేడియం ఎదుట ఉన్న ఏ ఎఫ్ ఎకాలజీ సెంటర్లో శిక్షణ ఉంటుందని తెలిపారు. 93905 05952, 77807 52418 నంబర్లకు సంప్రదించాలన్నారు.

# బాబు షూరిటీ... భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం

గాండ్లపెంట మేజర్ న్యూస్: మండల కేంద్రమైన గాండ్లపెంటలో మంగళవారం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు టిడిపి నాయకులు బాబు షూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెం టీ" కార్యక్రమం నిర్వ హించారు. తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు ప్రతి ఇల్లు, ప్రతి గడప సందర్శించి కుటుంబ ఆర్థిక పరిస్థి తులు, కుటుంబ స్థితిగ తులు, దృష్టిలో ఉంచు కొని బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్లను ఇవ్వడం జరిగింది. ఈ కార్య క్రమంలో భాగంగా ఆరు గ్యారెంటీలు అందించాలంటే బాబు రావాలని ఈ సంద ర్భంగా గడపగడపకు తిరుగుతూ బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాజీ ఎంపీపీ గంగరాజు , దొ నకొండ ఆనంద్, సర్పం చ్ సిద్ధార్థ రెడ్డి, బుస నగారి రవీంద్ర రెడ్డి, అఫ్జల్, నాగరాజు పలువురు తెదేపా నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.



## ఫోటోగ్రాఫర్‌పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి



గాండ్లపెంట, మేజర్ న్యూస్ :ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాప్తాడులో నిర్వ హించిన సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ శ్రీకృష్ణ దాడి చేసిన అల్లరి మూకలను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని గాండ్ల పెంట తెలుగుదేశం పార్టీ నాయకులు అతనిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షిం చాలని తహసిల్దార్ కార్యాలయం ముందర నిరసన తెలియ జేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ విధి నిర్వహ ణలో భాగంగా కార్య క్రమానికి వెళ్లిన ఫోటో గ్రాఫర్ పై విచక్షణ రహి తంగా దాడి చేయడం, మీడియాపై ఒక రకంగా మచ్చుని మా యని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మీడి యాకే రక్షణ లేకపోతే సామాన్య ప్రజలకు ఈ ప్రభుత్వం ఏమి రక్షణ ఇస్తుందని వారు ప్రశ్నిం చారు. ఇప్పటికైనా ఏబీఎన్ ఫోటోగ్రాఫర్ పై దాడి చేసిన అల్లరి మూకలను ప్రభుత్వం వెంటనే, అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కొండయ్య, తెలుగుదేశం పార్టీ నాయకుడు ఆనంద్, కురుమామిడి బూత్ కన్వీనర్ లోకేష్ యాదవ్, మైనార్టీ నాయకుడు అక్రమ భాష, బూత్ కన్వీనర్ రవీంద్ర రెడ్డి, రమణా రెడ్డి, సిపిఐ శ్రీరాముల నాయుడు, నాగరాజు పాల్గొ న్నారు.

## ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న కందికుంట



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఉబిచెర్ల పంచాయతి గొర్ల వాండ్లపల్లిలో వైభవంగా జరుగు తున్న శ్రీ సీతా రాము లు విగ్రహ ప్రతిష్ట.ద్వజ స్తంబ ప్రతిష్ట కార్యక్ర మంలో ఆహ్వానం మేరకు కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ప్రత్యేక పూజల్లో పాల్గొ న్నారు. గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి, దుశా లవలు కప్పి సన్మా నించారు.దైవ సంకల్ప కార్యక్రమంలో పాల్గొ నడం చాల సంతో షంగా ఉందన్నారు. మండల కన్వీనర్ రాజశేఖర్, నర్సా రెడ్డి, బయారెడ్డి, నాగ భూషణ రెడ్డి, రఘు నాథ్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## నాటుసారా స్థావరాలపై పోలీసుల దాడి..

### - 15 లీటర్ల ఊట ధ్వంసం.. ఒకరు అరెస్ట్



తలుపుల, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఈదల కుంట్లపల్లి పంచాయతీ భూపతి వారి పల్లి గ్రామ సమీప నందు నాటు స్థావ రాలపై స్థానిక ఎస్సై దిలీప్ కుమార్ ఆధ్వ ర్యంలో మంగళవారం పోలీసు సిబ్బందితో నాటు స్థావరాలపై దాడులు చేసారు. దాడులలో 15 లీటర్ల ఉటను ధ్వంసం చేసి, ఒకరిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై దిలీప్ కుమార్ తెలిపారు. నాటు సారా సేవించడం విక్ర యించడం చేస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్సై హెచ్చ రించారు. మండలంలో అసాంఘిక కార్యక్ర మాలు గ్యాంబ్లింగ్ ఇతర కార్యకలా పాలు, గ్రామస్తులు తమకు సమాచారం చేరవే యాలని వారి పేర్లు గోప్యముగా ఉంచుతా మని సూచించారు.

## ప్రజలు, కార్యకర్తలే బలం...

### - వారి ఆకాంక్షలు నెరవేర్చడమే ఆశయం - మెట్టు విశ్వనాథరెడ్డి

కనేకల్, మేజర్ న్యూస్ : కణేకల్ మండలం 43 ఊడేగోళం గ్రామంలో 15వ రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా "ఇంటింటికి మెట్టు" కార్యక్రమం నిర్వహిస్తూ ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని మర్యాదపూర్వకంగా కలిసిన మెట్టు విశ్వనాథ రెడ్డి మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి మరొక్కసారి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ ను మరియు రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రతి ఒక్కరి సమస్యను తెలుసుకుని గెలిచాక తప్పక తీరుస్తానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఫోటో జర్నలిస్టు కృష్ణపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



కనేకల్ మేజర్ న్యూస్ : ఫోటో విలేఖరి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ డిమాండ్ చేశారు. కనేకల్ నందు మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాప్తాడు వద్ద నిర్వహించిన సిద్ధం భహిరంగ సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై వైకాపా మూకలు దాడి చేయడం అత్యంత దుర్మార్గపు చర్య, పిరికిపందల చర్య అని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ పేర్కొన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. విది నిర్వహణలో ఉన్న పోటో గ్రాఫర్ పై దాడి చేయడం అత్యంత బాధాకరం అన్నారు. ప్రజాస్వామ్య వాదులు ఇలాంటి వాటిని తీవ్రంగా ఖండించాలన్నారు. భవిష్యత్ లో ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వాలు తక్షణం చర్యలు తీసుకోవాలని, పోలీసులు కేసు నమోదు చేసి నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మల్లెల ప్రసాద్ డిమాండ్ చేశారు. ఫోటోగ్రాఫర్ పై దాడి చేయడం సమర్థనీయం కాదు, జర్నలిస్టుగా తమ వృత్తి ధర్మంలో భాగంగా రాజకీయ బహిరంగ సభలలో పాల్గొంటుంటారు. జర్నలిజం వారి వృత్తి, దానిని రాజకీయ కోణంలో చూడడం సరికాదు అని, పని చేసే ఉద్యోగులపై దాడి చేయడం ఏ మాత్రం మంచిది కాదన్నారు. భవిష్యత్ లో ఇలాంటి దాడులు జరగకుండా చూడాల్సిన బాధ్యత పోలీసు వ్యవస్థ పై ఉందన్నారు. ఈ దాడి సంఘటనను ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంగా ఖండిస్తున్నామన్నారు.

## పదవ తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమావేశం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: మార్చి 10వ తేదీ నుంచి జరుగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు, ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణపై డిఆర్ఓ రామకృష్ణారెడ్డి మంగళవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లాలో 142 పరీక్ష కేంద్రాలలో 40,063 విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయనున్నారని, ఓపెన్ స్కూల్ ద్వారా 17 కేంద్రాలలో 3749 మంది పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులు పరీక్షలు రాయలు ఉన్నారని, ఈ కేంద్రాలలో పరీక్షలు నిర్వహణ పై డిఆర్ఓ సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ఒకేషనల్ విద్యాశాఖ అధికారి వెంకటరమణ నాయక్ తో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల పై డిఆర్వో చర్చించారు. విద్యార్థులకు అసౌకర్యాలు కలగకుండా పరీక్షలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఈఓ వరలక్ష్మి, పరీక్షల విభాగం ఏసి గోవిందు నాయక్, డి వి ఈ వో వెంకటరమణ నాయక్, విద్యుత్, పోలీసు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కందికుంట సమక్షంలో టిడిపిలో చేరిన మాజీ కౌన్సిలర్

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణంలోని 18,19వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ ముంతాజ్ తజ్మూల్,ఆమె భర్త తజ్మూల్ వైసీపీ పార్టీ ని వీడి కదిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వారితో పాటు 50 బీడీ కార్మిక కుటుంబాలు, యువ కులు, మహిళలు పెద్ద ఎత్తున చేరడం జరిగింది. పార్టీ లో చేరిన పులా రహమ తుల్లాహ్, జబ్బార్, నౌషాద్, లింగా మయ్య, మహమ్మద్, తదితరులు ను టీడీపీ కండువాలు కప్పి సాధరంగా పార్టీ లో కి ఆహ్వానించారు. కార్య క్రమంలో టీడీపీ నాయకులు సీ.ఎ. ఫారూఖ్, ఎస్.బి.శినా, సలాం బీడీ ఇస్మా యిల్, ఇతర నాయ కులు పాల్గొన్నారు.



## పత్రికా స్వేచ్ఛను హరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### - బిజెపి జిల్లా గ్రంథాలయ కన్వీనర్ పోతుల గంగాధర్ యాదవ్



తాడిపత్రి మేజర్ న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాప్తాడు లో నిర్వహించిన బహిరంగ సభలో మీడియా కవరేజ్ కోసం వెళ్లిన ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ పై అల్లరి మూకలు దాడి చేయడానికి భారతీయత పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిజెపి జిల్లా పోతుల గంగాధర్ యాదవ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్యంలో మీడియాపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్యాన్ని కూల్చడమే అని భారతీయ జనతా పార్టీ భావిస్తున్నది అన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు తమకు, తమ పార్టీకి నచ్చిన విషయాలని మీడియా కవర్ చేయాలని అనుకోవడం సరైనది కాదు అని ఇటువంటి దాడులను ప్రజాస్వామ్య వాదులందరూ కూడా ఖండించాలి అన్నారు.వేలాదిమంది పాల్గొన్న ఈ సభలో పోలీసులు ఉండి కూడా వారి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు దాడులకు దిగడం సరైనది కాదు. ఒకవేళ మీకు వ్యతిరేకంగా వార్తలు వచ్చినట్లయితే అటువంటి వార్తలను కవర్ చేసిన వారిపైన ప్రజాస్వామ్య పద్ధతిలో వాటిని ఎదుర్కోవాలి తప్ప ఇటువంటి దాడులకు సరైనది కాదుఅన్నారు. దాడి చేయడం ఒక దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ దాడులను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా సమర్థిం చుకుం టారు...? ఉద్దేశ పూర్వకంగా ఒక ఫోటోగ్రాఫర్ ను దాడి చేస్తూ ఉంటే అక్కడ ఉన్న వైఎస్ఆర్సిపి అగ్ర నాయకత్వం దీనికి బాధ్యత వహించవలసి ఉంటుంది. ఇటువంటి దాడులకు పాల్పడిన వారిని గుర్తించి పోలీసులు కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తున్నది అన్నారు.

## ద్విచక్ర వాహనాల దొంగతనాల కేసులో ఇద్దరికి చెరో ఏడాది జైలు శిక్ష

### - అనంతపురం జెఎఫ్ సి ఎం స్పెషల్ మొబైల్ కోర్టు వెలువరింపు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులో ఇద్దరికి చెరో ఏడాది జైలు శిక్ష విధిస్తూ అనంతపురం జె ఎఫ్ సి ఎం స్పెషల్ మొబైల్ కోర్టు మేజిస్ట్రేట్ జె.సుజిన్ కుమార్ తీర్పు వెలువరించారు. అనంతపురం నగరంలోని ప్రియాంకనగర్ కు చెందిన సద్దాం హుస్సేన్, గార్లదిన్నె మండలం పెనకచర్ల గ్రామానికి చెందిన రాజశేఖర్ లు బుక్కరాయసముద్రం పోలీసు స్టేషన్ పరిధిలో గత ఏడాది ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడ్డారు. దీనిపై బుక్కరాయ సముద్రం పోలీసు స్టేషన్లో క్రైం నంబర్ 155/23 అండర్ సెక్షన్ 379, 411 ఐపిసి నమోదు చేశారు. అప్పటి ఎస్సై పి.వెంకటేశ్వర్లు దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీటు దాఖలు చేశారు. ఈకేసులో అన్ని కోణాల్లో విచారించిన మేజిస్ట్రేట్ గారు ఈరోజు ఇద్దరు నిందితులకు చెరో ఏడాది జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. దర్యాప్తు అధికారి ఎస్సై పి.వెంకటేశ్వర్లు, ఏపిపి హేమలత, కోర్టు కానిస్టేబుల్ రమణను జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అభినందించారు.

## దాడి చేసిన వారిని శిక్షించాలి

అనంతపురం మేజర్ న్యూస్ : తెలుగు దేశం పార్టీ తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి పై మంగళవారం విజయవాడ సమీపంలో దాడి జరిగినందుకు తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బి శ్రీనివాసులు రెడ్డి విలేకరులు సమావేశం నిర్వహించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరైనా ప్రశ్నిస్తే వెంటనే దాడులు చేయడం ఆనవాయితీగా వస్తూ ఉండటమే గాక ఏకంగా చంపడానికి కొంతమంది రౌడీలను పెట్టుకుని పెంచి పోషిస్తున్నారు. ఇలాంటివారిని వెంటనే శిక్షించాలన్నారు. ఎందుకంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ఎన్నటికీ అండగా ఉండే పార్టీ తెలుగుదేశం పార్టీని అన్నారు. అలాంటి వారిని వెంటనే శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

# అన్నా క్యాంటీన్ ప్రారంభ వేడుక

## పాల్గొన్న నారా భువనేశ్వరి



# ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం తన మొండి వైఖరి విడనాడాలి..



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, వారి పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరిని విడనాడాలని ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సాకే భాస్కర్, పూర్వపు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. హనుమప్ప, ఉరవకొండ మండల అధ్యక్షులు పాండురంగ డిమాండ్ చేశారు. మంగళ వారం స్థానిక ఎపిటిఎఫ్ ఉరవకొండ జోన్ ప్రాంతీయ కార్యాలయంలో వారు విలేఖరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్ల కాలంగా ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవ హరించడం సరియైన విధానం కాదన్నారు. ప్రతిపక్ష నేతగా సిపిఎస్ ను రద్దుచేసి అధికారంలోకి వచ్చిన వారం రోజులలోపు ఓపిఎస్ అమలు చేస్తానన్న హామీని నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఉపాధ్యాయులపై అక్రమంగా బనాయించిన కేసులను పూర్తిస్థాయిలో ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఇలాంటి చర్యలను ఏపీటీఎఫ్ పూర్తిస్థాయిలో ఖండిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా 30 శాతం ఐఆర్ వెంటనే ప్రకటించాలని, 12వ పి. ఆర్.సి నీ సత్వరమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నిలిచిపోయిన హిందీ, తెలుగు, ఆంగ్లం పదోన్నతులను వెంటనే చేపట్టాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికుల సమస్యలన్నింటిని పరిష్కరించాలని, లేనిపక్షంలో జేఏసీ పక్షాన రాబోవు రోజుల్లో ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ ప్రతినిధులు తెలిపారు.

# తెలుగుదేశం పిలుస్తోంది.. రా కదలిరా..

**పుట్టపర్తి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గం బుక్కపట్నం మండల కేంద్రం లో రా కదలిరా"తెలుగుదేశం పిలుస్తోంది రా అనే కార్యక్రమం ద్వారా ఈ రాష్ట్రానికి మళ్లీ స్వర్ణయుగం రావాలంటే మళ్లీ చంద్రన్న రావాలని,రాతియుగం వైపు వెళ్తారా?.. స్వర్ణయుగం కోసం నాతో వస్తారా అనే కార్యక్రమం ద్వారా ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పిస్తున్న సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ అనంతరం ఈ సందర్భంగా స్థానికంగా సోమవారం నాడు పత్రికా ముఖంగా వారు మాట్లాడుతూ.... "రా కదలిరా" తెలుగుదేశం పిలుస్తోంది రా బహిరంగ సభల ద్వారా జిల్లాల ప్రజల జోరుకు వైసీపీ ప్రభుత్వ పతనం ఖాయంమని ఆ జన సునామీ చూసి వైసిపి పార్టీ వణుకుతుందని -ప్రతి జిల్లాలో అన్ని సీట్లు గెలవబోతున్నదని ఐదేళ్ల వైసీపీ పాలనలో యువత నిరుద్యోగులుగా మారారని వైసీపీ పాలనలో రాష్ట్రం ధ్వంసమైందని ఈ రాష్ట్రానికి మళ్లీ స్వర్ణయుగం రావాలంటే మళ్లీ చంద్రన్న రావాలని,రాతియుగం వైపు వెళ్తారా?.. స్వర్ణయుగం కోసం నాతో వస్తారా అని సభలో చంద్రన్న అన్నారని అనర్హులను అందలం ఎక్కించి అనేక బాధలు పడుతున్నామని ఒక్క ఛాన్స్ అంటే అందరూ నమ్మి జగన్?కు ఓటేశారని రాయలసీమలో నీటిపారుదల ప్రాజెక్టులు మొదలుపెట్టింది ఎన్టీఆర్ యేనని – రాయలసీమలో నీరు ఉంటే రతనాలు పండుతాయని రాయలసీమను హార్టీకల్చర్ హబ్?గా చేసేందుకు ప్రయత్నించారని రాయలసీమ



వనరులు వాడుకుంటే బయటకు వెళ్లి పనిచేసే అవసరం లేదని కియా పరిశ్రమను తెచ్చిన ఘనత చంద్రన్నదేనని – యువత భవిష్యత్తుకు చంద్రన్నది గ్యారంటీ -యువత టీడీపీ-జనసేన జెండా పట్టుకుని ప్రజల్లో చైతన్యం తేవాలని మీ పిల్లలకు ఉద్యోగాలు రావాలంటే చంద్రన్న తో కలిసి నడవాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు సయ్యద్ భాష,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామానాయుడు, బీసీ నాయకులు శ్రీరాములు, బుక్కపట్నం రైతు సంఘం కార్యదర్శి సామకోటి ఈశ్వరయ్య, చెన్నప్ప, యువ నాయకులు నాగరాజు,రమణ తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.